

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 25 నవంబర్ 2025 16 పేజీలు




ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే..

ప్రతిపక్షానికి ఎందుకు అంత

# కళ్ల మంట..

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మహిళలు

బీఆర్ఎస్ పార్టీకి కర్రు కాచి వాత పెట్టారు

మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు

నాణ్యమైన చీర పంపిణీ

ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డీ లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

2లో



2లో

## మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం..

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (ధర్మారం), ప్రభాతవార్త: మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర, ఎస్సీ. ఎస్టీ.సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మా రం మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని ధర్మారం మండల మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో 36 లక్షల తో బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ ద్వారా నడిపిస్తున్నారని మంత్రి తెలిపారు.

ఎంపీకి ప్రొటోకాల్

## ఉన్నట్లా?.. లేనట్లా?

అధిష్ఠానం తేల్చాలి!.

కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి డిమాండ్..

సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువు.. రామగుండంలో దందాలను కప్పిపుచ్చుకోవడానికే ఎంపీని విస్మరిస్తున్నారా?.

స్పీకర్‌కు, చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తాం..



2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణకు రామగుండం నియోజకవర్గంలో ప్రొటోకాల్ విషయంలో జరుగు తున్న అవమానంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుమ్మడి కుమారస్వామి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎంపీ కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లా, లేనట్లా అనే విషయాన్ని పార్టీ అధిష్ఠానం తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దందాలు, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే దళిత ఎంపీని ముఖ్య కార్యక్రమాలకు దూరంగా ఉంచుతున్నారని ఆయన ఆరోపించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో మంత్రులు పర్యటించినా, ఇతర ముఖ్య కార్యక్రమాలు జరిగినప్పటికీ ఎంపీ వంశీకృష్ణకు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు.



10లో

## ప్రజలు నమ్మకం కోల్పోతారు..

సర్కార్ దవాఖానలలో..

సూది, దూది మందులు లేని పరిస్థితులు..

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మిషన్‌ను.. సద్వినియోగం చేసుకోండి.. ప్రభుత్వానికి బండి సంజయ్ హితవు..

నాలుగు కోట్ల రూపాయలతో జమ్మికుంట, హుజురాబాద్, హుస్నాబాద్ ఆసుపత్రిలకు వైద్యపరీకరాలు అందజేత..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సర్కార్ దావాఖానాలు అంటేనే ప్రజలు మళ్లీ వెనుకడుగు వేసే పరిస్థితులు దాపరించాయని సర్కార్ ఆసుపత్రులలో సూది, దూవి, మందులు లేని పరిస్థితులు నెలకొనడంతో ప్రభుత్వ దావాఖానాలపై ప్రజలకు నమ్మకం పోతుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసి గ్రామీణ ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని విధాల వైద్య పరీకరాలు, మందులు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య కమీషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హితవు పలికారు. సోమవారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వైద్యశాఖ అధికారులు సందర్శించారు.

## మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తే..

# ప్రతిపక్షానికి ఎందుకు అంత కళ్ల మంట

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మహిళలు బీఆర్ఎస్ పార్టీకి కర్రు కాచి వాత పెట్టారు

మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీర పంపిణీ

ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డీ లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామని అన్నారు. 2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపుకు ఆలోచన చేస్తున్నామని అన్నారు. పేద కుటుంబంలోని మహిళలు ఇబ్బందులు పడవద్దని 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సారె అందించాలని లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని అన్నారు. పట్టణ ప్రాంతంలోని మహిళలకు వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ, ఎకరానికి 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల రూపాయల పెంచామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని, రాబోయే 2 సంవత్సరాల కాలంలో ప్రతి పాఠశాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామని అన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు, విఒ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత కింద లక్షా 20 వేల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేస్తే తెలంగాణలో ఈ ఒక్క మహిళ ఆ చీరలను కట్టుకోకుండా పంట చేనులలో ఇండ్ల నిర్మాణాల పనులకు పిట్టల వాడకుండా ఉండేందుకే ఆ చీరలు ఉపయోగపడ్డాయని ఎమ్మెల్యే విజయ రమణారావు టిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డ్కిజెన్ తో తలెత్తుకొని గౌరవంగా ఉండేవిధంగా నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరను రేవంతన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు గత ప్రభుత్వం విస్మరిస్తే మన ప్రజా ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసి 4 కోట్ల 73 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మహిళా బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని, ప్రస్తుత సంవత్సరానికి మరో 5 కోట్ల 23 లక్షల పైగా వడ్డీ డబ్బులను కూడా మహిళా సంఘాల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. మహిళ సంఘాలలోని మహిళలకు ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించామని అన్నారు. సహజ మరణం పొందిన 79 మహిళల యొక్క 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేశామని, ప్రమాదవశాత్తు 10 మంది మహిళలు మరణిస్తే 10 లక్షల రూపాయల చొప్పున బీమా సొమ్ము కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయడం వల్ల ఓపి 3 రేట్లు పెరిగిందని, నెలకు 250 పైగా ప్రసవాలు జరుగుతున్నాయని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కాన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్సల విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని అన్నారు. రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ చిన్న, కుటీర పరిశ్రమల స్థాపనలో మహిళలను ముందు ఉండేలా చూస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అద్దెకు ఆర్టిసి బస్సులు, పెట్రోల్ బంక్ ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర సమ్మయ్య, ఆర్‌డిఓగంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహశీల్దార్ రాజయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రారంభించిన మంత్రి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (ధర్మారం), ప్రభాతవార్త: మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర, ఎస్సీ. ఎస్టీ.సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మా రం మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని ధర్మారం మండల మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో 36 లక్షల తో బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ ద్వారా నడిపిస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపా రు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ది పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించు కుంటు న్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాలలో లేని మహిళలకు కూడా చీరల పంపిణీ ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లానాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, ఎంపీడీవో ప్రవీణ్ డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యాం కూల్చివేత ప్రాంతాన్ని..

## పరిశీలించిన జిల్లా కలెక్టర్.. పోలీస్ కమీషనర్

విచారణకు ఆదేశం.. తదుపరి చర్యలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: మానేరు వాగుపై విలాసాగర్, గుంపుల గ్రామాల సరిహద్దుల్లో 12కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన చెక్‌డ్యాం జమ్మికుంట మండలంలోని తనుగుల, శంబునిపల్లి, విలాసాగర్, గుంపుల ప్రాంతాల రైతులకు భూగర్భ జలాలు అందిస్తున్న విలాసాగర్ చెక్‌డ్యాం కొంత కాలం క్రితం ఒకచోట చిన్న లీకేజీ పడగా, అధికారులకు ఎన్ని విజ్ఞప్తుల చేసిన దానిని పట్టించుకోవడం లేదు. వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు చెక్‌డ్యాంను ఇసుక తోడుకోవడం కోసం కూల్చివేసినట్లుగా మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన జిల్లా ప్రభుత్వ యంత్రాంగం గత నాలుగు రోజులుగా చెక్‌డ్యాం తెగిన ప్రాంతాన్ని అధికార యంత్రాంగం పరిశీలిస్తున్నప్పటికి ఈ సంఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, ఆర్డీవో రమేష్‌బాబు, ఏసిపి మాధవిలతో పాటు పోలీస్ క్లూస్ టీం సభ్యులు చెక్‌డ్యాం తెగిపోయిన ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించారు. నాసిరకం నాణ్యత పనుల వల్ల చెక్‌డ్యాం తెగిపోయిందా..? ఇసుకాసురుల కుట్రలకు చెక్ డ్యాం తెగిపోయిందా అన్న కోణంలో జిల్లా ఉన్నతాధికారులు సంపూర్ణ విచారణకు సంబంధిత అధికారులను క్లూస్‌టీంకు ఆదేశాలు జారీ చేసారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలంలు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు నీటి ఉధృతికి కొట్టుకుపోతే ఎవరిని నిందించలేమని, ఉద్దేశపూర్వకంగా ఇసుక అక్రమ రవాణా చేసే మనుషులు ఈ సంఘటనకు బాధ్యులైతే విచారణలో తేటతెల్లం అవుతుందని, అప్పుడు చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్, పోలీస్ కమీషనర్ వెల్లడించారు. క్లూస్‌టీంతో పాటు భూగర్భ గనుల శాఖ అధికార యంత్రాంగం సహకరించి, విచారణలో భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఇప్పటికే పోలీస్ జాగిలాలు కూల్చివేత సంఘటనపై కొన్ని క్లూలు లాగినట్లు తెలుస్తుంది. వారం రోజుల్లో విచారణ పూర్తవుతుందని, తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి, సిఐ రామకృష్ణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎంపీకి ప్రొటోకాల్ ఉన్న? లేనట్లా?


## అధిష్ఠానం తేల్చాలి!.

## కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి డిమాండ్.

సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువు.

రామగుండంలో దందాలను కప్పిపుచ్చుకోవడానికే ఎంపీని విస్మరిస్తున్నారా?.

లోక్‌సభ స్పీకర్‌కు, చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తాం...



గోదావరిఖని, ప్రభాతవార్త: దళిత ఎంపీకి ప్రొటోకాల్ వర్తించదా అనే చర్చ తీవ్రంగా జరుగుతోందని, కలెక్టర్, ఇతర అధికారులు ఎందుకు ప్రొటోకాల్ పాటించడం లేదో తేల్చాలని డిమాండ్ చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు ప్రొటోకాల్ పాటించని విషయమై స్వాక్షాత్తు పెద్దపెల్లికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఎంపీ వంశీకృష్ణ తీసుకెళ్లినా ఆయన నుంచి స్పందన లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని కుమారస్వామి అన్నారు. అలాగే, మంచిర్యాలకు ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క వచ్చిన కార్యక్రమంలోనూ ఎంపీకి ఆహ్వానం లేదన్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు.

### దందాలు, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే?

రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న దందాలు, అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే ఎంపీని విస్మరిస్తున్నారని, ఆయన ఎక్కడ బయటపెడతారోననే భయంతోనే ఈ విధంగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గోదావరిఖనిలో మంత్రి వివేక్ వెంకటస్వామికి సన్మానం చేసే కార్యక్రమానికి తమకు సంబంధం లేదని కొందరు కాంగ్రెస్ నేతలు పేర్కొనడం ఆశ్చర్యం కలిగించిందని, కాంగ్రెస్ కొంతమంది ఖిలేకేదారులఖి పార్టీనా అని ప్రశ్నించారు.

### స్పీకర్‌కు, చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు..

కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత ఎంపీని ప్రొటోకాల్ పాటించకుండా అవమానిస్తున్న విషయమై లోక్‌సభ స్పీకర్కు, రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి, ఎస్సీ, ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేయదానికి కాంగ్రెస్ వాదిగా ముందుకు వెళుతు న్నట్లు గుమ్మడి కుమారస్వామి స్పష్టం చేశారు. ఎన్‌టీపీసీ బూడిద వ్యవహారం వదిలిపెట్టేది లేదు. రామగుండం నియోజకవర్గంలో ఎన్‌టీపీసీ బూడిద వ్యవహారంలో నిర్వాసితులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయని, టెండర్లు కేటాయించినా బూడిద ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపించారు. బూడిద వ్యవహారంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిసు ్తన్నారని, ఈ వ్యవహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని, ఈ విషయంలో ఎంపి వంశీకృష్ణ సీరియస్‌గా ఉన్నారని ఆయన వివరించారు.

# పాలనలో అపర భగీరథుడు, సామాజిక సేవలో మహనీయుడు

**ఎంతోమంది వికలాంగులకు కృత్రిమ పరికరాల పంపిణీ**

**ఆలయ ఫౌండేషన్ తో అనేక సేవా కార్యక్రమాలు**

**శంకర్ ఐ విజన్ హాస్పిటల్ తో ఉచిత కంటి చికిత్సలు**

**సమాజ సేవే లక్ష్యంగా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త

ఉన్నత హోదాలో ఉన్నప్పటికీ మనకెందుకులే అని అనుకోకుండా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు నేనున్నానంటూ ధైర్యం చెప్పి ఆపదలో ఆదుకుంటున్న గొప్ప మహనీయుడు ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి. ఉమ్మడి కరీంనగర్ పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ పాలకుర్తి కి చెందిన పరికిపండ్ల నరహరి నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలు పడుతూ వచ్చారు. తన తండ్రి టైలర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని నడుపుకుంటూ వచ్చిన సందర్భాలను చూసిన పరికిపండ్ల నరహరి జీవితంలో ఏదైనా సాధించాలని దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ఇతర పనులు చేసుకుంటూ చదువుతూ 2001 లో ఐఏఎస్ కు ఎంపికై తన లక్ష్యాన్ని సాధించుకున్నారు. అయినప్పటికీ ఐఏఎస్ హోదాలో హాయిగా ఉండకుండా సేవే పరమావధిగా భావించి 2013లో ఆలయం ఫౌండేషన్ పేరుతో సంస్థను స్థాపించి ఆ సంస్థతో ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మండల, జిల్లా, రాష్ట్ర కోఆర్డినేటర్లను నియమించి మారుమూల గ్రామస్థాయి నుండి వికలాంగులకు వీల్ చైర్లు, కృత్రిమ పరికరాలు అందించడమే కాకుండా దాదాపు 50 వేల విలువచేసే జైపూర్ ఫుట్స్ ను సైతం అందించిన గొప్ప సేవ గల మహనీయుడు. ఎంతోమంది యువతి యువకులు మధ్యలో టెన్త్, ఇంటర్, డిగ్రీ చదువు ఆపేసిన విద్యార్థులకు హైదరాబాదులోని స్వర్ణ భారతి ట్రస్టు సౌజన్యంతో స్వయం ఉపాధితో స్టిరపడేలా హౌస్ వైరింగ్, ఏసి రిపేరింగ్, మెకానిజం, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర పనులపై శిక్షణ తో పాటు మహిళలకు కుట్టు ఎంబ్రాయిడింగ్, శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు అందజేసి తమ కాళ్ళ మీద నిలబడే విధంగా చేశారు. తన తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ స్మారకార్థం స్వగ్రామమైన బసంత్ నగర్ లో 2023లో శంకర్ ఐవిజన్ హాస్పిటల్ భవనాన్ని తను సొంతంగా నిర్మించి ప్రారంభించారు. పేద ప్రజలకు శంకర్ ఐ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు, మందులు అందిస్తూ చికిత్స అవసరమున్నవారికి హైదరాబాదులో ఉచితంగా తమ వాహనాల్లో తీసుకెళ్లి శస్త్ర చికిత్సలను సైతం అందిస్తున్నారు. మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లా కలెక్టర్గా పనిచేసే ఇండోర్ జిల్లాను అభివృద్ధి లో నెంబర్ వన్ స్థానంలో ఉంచడమే కాకుండా స్వచ్ఛత, శుభ్రత పరిశుభ్రత పై అనేక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ కలెక్టర్గా పేరుపొందిన ఘనత ఐఏఎస్ అధికారి నరహరిది. ప్రస్తుతం భోపాల్ ప్రిన్సిపల్ సెక్యూరిటీ హెల్త్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్నారు. బేటీ బచావో బేటీ పడావో పథకానికి రూపకల్పన చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించగా ప్రస్తుతం 21 రాష్ట్రాలలో పథకం అమలవుతుంది.

### 12 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు



ఆలయ ఫౌండేషన్లో 12 ఏళ్లుగా పని చేస్తున్నానని నిరుపేదలకు విద్యా, వైద్యం, ఉపాధి, కంటి శస్త్ర చికిత్సలు, వికలాంగులకు కృత్రిమ పరికరాలు అందించడంలో చేయూతని అంది స్తున్నానని, రానున్న రోజుల్లో మరింత మందికి సేవలు చేస్తానన్నారు. 9652110751 ను సంప్ర దించాలి.

గాదే గుణ సాగర్, కోఆర్డినేటర్ ఆలయ ఫౌండేషన్ .

### చిన్నప్పటి నుంచి కష్టాలను చూస్తూ చదివా



చిన్నప్పటినుండి కష్టాలను చూస్తూ ఒకపక్క చదువుకుంటూ మరోపక్క ట్యూషన్ చెప్పి, నాన్నకు టైలరింగ్ లో సైతం సహకరిస్తూ వచ్చే డబ్బులతో లక్ష్యంతో కష్టపడి చదివి ఐఏఎస్ కు ఎంపికై నానని కలెక్టర్ నరహరి అన్నారు. లక్ష్యం కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనీ నిరుపేదల కష్టాలను చూసానని, నిరుపేదలకు సహాయం చేయాలని 2013లో ఆలయ ఫౌండేషన్ స్థాపించి వాలంటీర్ల ద్వారా సేవలు కొనసాగిస్తున్నానని సేవ చేయడం తనకు ఎంతో సంతోషమని కలెక్టర్ పేర్కొన్నారు.

పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ అధికారి.

## నేరాలు-దారుణాలు

### డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ 8 మందికి జరిమానా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన 9 మందిని సోమవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్గ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 8 మందికి మొత్తం రూ.16వేల జరిమానా విధించారని పేర్కొన్నారు. 2వ సారి పట్టుబడిన ఒకరికి 3 రోజుల జైలు శిక్ష విధించారని, దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

### ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన రామిడి మల్లారెడ్డి ఆదివారం తన ఇంటి నుండి బర్లను కాచేందుకు వెళ్ళి తిరిగి సాయంత్రం రాక పోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా మల్లారి కుంటలో ప్రమాదవశాత్తూ పడి శవమై తేలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి సోమవారం తెలిపారు.

## ప్రత్యేక కమిషన్ తో నిజమైన ఆదివాసులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఎస్టీలు కానీ కులాలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నిజమైన ఆదివాసీలకు న్యాయం జరగాలని అన్నారు. ఎస్టీలు కానీ కులాలు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఎస్టీ హోదా ఆదివాసి ఎరుకలతో పాటు ఇతర ఆదివాసి తెగలకు రాజ్యాంగ ఫలాలు అందక విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన లంబాడీలకు రాజకీయ పార్టీలలో పార్టీ పదవులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు నామినేటెడ్ పదవులు పొందుతున్నారు. రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని 1976 తర్వాత వచ్చిన లంబాడీలను ఎస్టీ హోదా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లంబాడీలు ఇతర రాష్ట్రాల నుంచి వలస రావడం వల్లనే ఇతర తెగలకు రాజ్యాంగ ఫలాలు అందక అభివృద్ధి చెందలేకపోతున్నారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనేటి రాజు, కూతాడి శ్రీనివాస్, కూతాడి శ్రీనివాస్, రేవెల్లి రాజలింగం, కుతాడి కుమారస్వామి, బండి సమ్మయ్య, కూతాడి తిరుపతి, లోకిని పూర్ణ చందర్, కేతిరి రాజశేఖర్, లోకిని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డ్రైవర్కు అండగా నిలిచిన ఓసిపి I రిలే ఏ ఉద్యోగులు

**రూ.44,200 ఆర్థిక సహాయం అందజేత**

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



ప్రమాదంలో కాలు విరగడంతోపాటు డయాలసిస్తో బాధ పడుతూ చికిత్స పొందుతున్న సింగరేణి ఓసిపి 1 ప్రైవేట్ డ్రైవర్ వేగోళపు శ్రీనివాస్కు ఓసిపి 1 రిలే ఏ ఉద్యోగులు అండగా నిలిచారు. అతని కుటుంబ ఆర్థిక స్థితిని తెలుసుకున్న రిలే ఏ ఉద్యోగులందరూ జమా చేసి రూ.44,200లను గని మేనేజర్ పాపయ్య, ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి పాటింగ్, షిఫ్ట్ ఇన్చార్జి బొంకూరి మోహన్లు శ్రీనివాస్ భార్య లావణ్యకు సోమవారం అందజేశారు. శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సహాయం అందించిన ఉద్యోగులకు శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గద్దం తిరుపతి యాదవ్, డిటి రావు, ఉద్యోగులు ఉన్నారు.

### జాతీయ హిందీ నటుడు ధర్మేంద్ర మృతి తీరని లోటు

జగిత్యాల,టౌన్ ప్రభాతవార్త:

ప్రముఖ జాతీయ హిందీ చలన చిత్ర నటుడు, పద్మభూషణ్ ధర్మేంద్ర మృతి జాతీయ కళా రంగానికి తీరని లోటు అని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు.షోలే చిత్రం తో ప్రపంచ చిత్ర రంగానికి పరిచయమై షోలే చిత్రాన్ని ప్రపంచ పుటల్లో ఇప్పటికి చెరగని ముద్రగా స్థిరంగా ఉందని అతని మృతి పట్ల సంస్థ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి ్మ, కటుకం కవిత, మద్దెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్రమ్ పోర్టల్లో నిర్మాణ కార్మికులు తమ పేరు నమోదు చేసుకోవాలి

**నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు కార్మిక సంక్షేమంపై అవగాహన సదస్సుల నిర్వహణ**

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ శ్రమ్ పోర్టల్లో నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే వివిధ సామాజిక భద్రత పథకాలు పొందాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ డి.వేణు కార్మిక సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సుల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడు తూ.. తెలంగాణ కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ లలో నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్మాణ కార్మికుల కొరకు అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాల పై, ప్రమాద మరణ ఉపశమనం, సహజ మరణ ఉపశమనం, వైకల్య సహాయ పథకం, గ్రూప్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు భవన ఇతర నిర్మాణ కార్మికులందరూ ఈ శ్రమ్ పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకొని సామాజిక భద్రతా పథకాలు పొందాలని, భవన ఇతర నిర్మాణ కార్మికుల సేవల కోసం త్వరలో మొబైల్ అప్లికేషన్ ను ప్రారంభించడం జరుగుతుంది. భవన , ఇతర నిర్మాణ కార్మికులందరూ ఈ అవగాహన సదస్సు కొరకై మీ సమీప సహాయ కార్మిక అధికారులు పెద్దపల్లి 9492555258, మంథని 9492555248, గోదావరిఖని 94925 55284 గార్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పెద్దపల్లి, గోదావరిఖని, మంథని సహాయ కార్మిక అధికారులు, జిల్లాలోని పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో ఐదు ఇండ్లలో దొంగతనం

**రెండు ఇండ్లలో ఏడున్నర తులాల బంగారం, 58 తులాల వెండి, రూ. 82 వేల నగదు అపహరణ**

**దొంగతనం జరిగిన ఇండ్లను పరిశీలించిన సిరిసిల్ల డిఎస్పి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తాళం వేసిన ఐదు ఇండ్లలో దొంగతనం జరిగిన సంఘటన సోమవారము గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని రాజుపేట గ్రామానికి చెందిన ఐదు ఇండ్లవారు ఇంటికి తాళం వేసి పర గ్రామానికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన సుద్దాల దేవవ్వ ఇంటిలో మూడున్నర తులాల బంగారము, 58 తులాల వెండి, రూ.50 వేల నగదు, డిడ్డి మనెవ్వ ఇంటిలో నాలుగు తులాల బంగారము, రూ.32 వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. మరో మూడిండ్ల తాళాలను పగలగొట్టిన వారి ఇండ్లలో నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న వెంటనే సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించారు. స్థానిక ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# మహిళల సర్వతోముఖాభివృద్ధి మాప్రజా ప్రభుత్వ లక్ష్యం

**కోరుట్ల మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మహిళల సర్వతో ముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, వయోవృద్ధుల, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో గల ఫంక్షన్ హాల్ లో మహిళా శక్తి చీరల పంపిణీ ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా వివిధ శాఖల అధికారులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు సోలార్ ప్లాంట్లు క్యాంటీన్లు పెట్రోల్ బంకుల ఏర్పాటు బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలని కోరారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ప్రతి మహిళా ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం ను అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా చూడాలని, సోమవారం చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలనీ పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను ఫోటో ను మొబైల్ ఆప్ లో పొందుపర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, డిఆర్డీవో రఘువరన్, ఎమ్మార్వో కృష్ణ చైతన్య,ఎంపిడివో రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల గ్రామ సమాఖ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**మేడిపల్లిభీమారం, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పథకాలను అమలు చేస్తుందని ఆయన వివరించారు.సోమవారం మేడిపల్లి పీఎన్ఆర్ గార్డెన్స్, భీమారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖిమహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతిఖి కింద జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కి హాజరైన ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు 11 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను కూడా అందజేశారు.ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరిటే ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన నాసిరకం చీరల మాదిరి కాకుండా, తమ ప్రభుత్వం నాణ్యమైన చీరలను అందిస్తుందని చెప్పారు. దేశంలో పేద ప్రజల కోసం ఇందిరా గాంధీ గరీబీ హటావో, కూడు గూడు గుడ్డ, పోడు భూములకు పట్టాలు, బ్యాంకుల జాతీయకరణ వంటి ఎన్నో పథకాలు అమలు చేశారని, ఆమె చివరి శ్వాస వరకు దేశం కోసం పోరాడారని కొనియాడారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటికే సుమారు 270 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తయ్యా యని వివరించారు.రైతు సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ. 1 లక్ష 2 వేల కోట్లు కేటాయించామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేస్తున్నామని తెలిపారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు.గత కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిని, సంక్షేమాన్ని ఎక్కడా ఆపడం లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడంపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు.మేడిపల్లి, భీమారం మండలాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను విప్ వివరించారుమేడిపల్లిలో 30 మంది లబ్ధిదారులకు రూ. 38 లక్షలు, భీమారంలో 30 మంది లబ్ధిదారులకు రూ.54 లక్షలు స్వశక్తి సంఘం, బ్యాంకు లింకేజ్ ద్వారా మంజూరు చేశారు.మండల పరిధిలోని 468 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ ద్వారా రూ. 40 కోట్ల 45 లక్షల రుణాలు మంజూరు చేసి జిల్లాలో రెండవ స్థానం సాధించడం అభినందనీయం అన్నారు. శ్రీనిధి ద్వారా కూడా 397 సంఘాలకు రూ. 3 కోట్ల 41 లక్షల రుణాలు ఇచ్చామని తెలిపారు.సంఘాల మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తున్నామని, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతో పాటు ఎస్ హెచ్ జీ సభ్యులకు కూడా యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మేడిపల్లి తహసిల్దార్ మునీందర్, భీమారం తహసిల్దార్ రవికిరణ్, మేడిపల్లి, భీమారం ఎంపీడీవో అంజమ, నీరజ, ఏపీఎం శంకర్, సీసీ లు రత్నాకర్, దాసు, శ్రీనివాస్ విద్యాసాగర్, రాధ, అక్షయ్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజ, సమాఖ్య కార్యదర్శి వనజ, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుందరపు జలేందర్, ప్రధాన కార్యదర్శి చెపూరి నాగరాజు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతర గీతాలాపన



**కోరుట్ల, ప్రభాతవార్త :**వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ, అభియాన్ జిల్లా కోకన్వీనర్ సుధవేణి మహేష్ ఆధ్వర్యంలో కోరుట్ల లోని స్థానిక సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్లో సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు, జగిత్యాల్ బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు లు మాట్లాడుతూ శ్రీబంకిం చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం మన దేశ స్వాతంత్ర పోరాటంలో కాశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు రణ నినాదం లో నిలిచిందని ఈ గేయం యావద్దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని ఈ గేయం బ్రిటిష్లను మన దేశం నుండి పారదోలేందుకు మన స్వాతంత్ర సమరయోధులకు ఎంతో ధైర్యాన్ని నింపిందన్నారు. 150 సంవత్సరాల సందర్భంగా ఈ గేయాన్ని ప్రతి పల్లె పల్లెకు ప్రతి పౌరునికి ప్రతి విద్యార్థి విద్యార్థులకు చేరే విధంగా ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తి నింపె విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారన్నారు. ప్రతి ఒక్కరు కూడా మన దేశం కొరకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్ల పెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్, పెండం గణేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెళ నవీన్,సాడిగే మహేష్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, తిరుమల వాసు,గందె నవీన్, గిన్నెల శ్రీకాంత్, తోట రాజేశం, గుద్దేటి రాజేందర్, రాధారపు సత్యనారాయణ, ఓం ప్రకాష్, కచ మల్లేష్, మ్యాకల గణేష్, కంతం శ్రీనివాస్, రాగం శెట్టి సాయి కృష్ణ కథలాపూర్ మండల సీనియర్ నాయకులు, బిజెపి నాయకులు, బూత్ ప్రెసిడెంట్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కళాశాలలో దంత వైద్య శిబిరం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జగిత్యాల డాక్టర్ శీను నాయక్ దంత వైద్య నిపుణులు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పంటికి సంబం ధించిన సమస్యలతో బాధపడే వారు వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని, దీర్ఘకాలికంగవున్న వ్యాధులు ముదిరితే చిరునవ్వు ను కోల్పోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులను పరీక్షి ంచి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు తో పాటు ఉపన్యాసకులు అనీష్, విశ్వ ప్రసాద్, సాయి కృష్ణ, రాంబాబు, రాజు, నాగేశ్వరి, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి శతవర్ష జయంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని కల్లూరు రోడ్డు ప్రాంతంలో గల శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ మెంబర్స్ ఆధ్వర్యంలో సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొనగా, ట్రస్ట్ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వేముల మాణిక్యం లక్ష్మీబాయి, చింత అశోక్ సుమలత, ఆనంద్, గోనే సదానంద, కడకుండ సదాశివ్, ఆనంద్, భూపతి, గంగాధర్, మధు, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో చెస్ అభివృద్ధికి మరో పెద్ద అడుగు

**విద్యార్థులకు ఉచిత చెస్ బోర్డుల పంపిణీ**

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అభ్యర్థన మేరకుచెస్ నెట్వర్క్ ఫౌండేషన్ ద్వారా కోరుట్ల లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత చెస్ బోర్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు సెల్ఫోన్కు అలవాటు కాకుండా, చెస్ ఆట ద్వారా మానసిక అభివృద్ధి, ఏకాగ్రత పెంపొందాలని పేర్కొన్నారు.చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సహకారంతో కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక చెస్ బోర్డు అందేలా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ రోజు 250 చెస్ బోర్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కోదాటి, రవి, మయిరెడ్డి, చెస్ నెట్వర్క్ సభ్యులందరూఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి మద్దతు ఇచ్చినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, గ్రామాల్లో ఉన్న యువతీ- యువకులు చెస్ ద్వారా మానసిక దృఢత్వం, విశ్లేషణాత్మక ఆలోచనశక్తి పెంపొందించుకునేందుకు చెస్ బోర్డులు మరింతగా అందేలా కృషి చేస్తానని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంగుల నరేషం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లో మార్పు యువతతోనే  యువత రాజకీయాల్లోకి రావాలి

**అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలి**

**రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాజకీయాల్లో మార్పు యువతతోనే వస్తుందనిఅవినీతి రహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోకి రావాలని రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ లోక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక చైతన్య రథయాత్రలో భాగంగా సోమవారం జగిత్యాల లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలించిన బి ఆర్ ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రెండు కూడా తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశాయని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భావించిన లక్షలాదిమంది యువత తెలంగాణ ఉద్యమంలో పనిచేశారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత యువత ఆశలు అడియాసలు అయ్యాయని విమర్శించారు. భౌగోళిక తెలంగాణ ఏర్పడిందే తప్ప సామాజిక తెలంగాణ ఏర్పడలేదన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇప్పటికీ కనీసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని, 28 లక్షల మంది యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా కృషి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజనులకు రాజకీయ అధికారం వస్తుందని ఆ దిశగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించడంతోపాటు వారికి ఉపాధి కల్పించే విషయంలో తమ పార్టీ తెలంగాణలోని అన్ని



జిల్లాలలో జాబ్ మేలాలను నిర్వహించి పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ఆధ్వర్యంలో యువతకు ఎక్కువ సీట్లు కేటాయించి అన్ని విధాల ప్రోత్సహిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, చివరికి రిటైర్డ్ ఉద్యోగులకు చెందవలసిన లాభాలను కూడా ప్రభుత్వ దారి మళ్లించడం అన్యాయమన్నారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడంతో ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను చైతన్యం చేసి వారిని రాజకీయ అధికారానికి దగ్గర చేయడం కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ ఎల్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిషబ్ జైన్,హసన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ**

**డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో**

**సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నవంబర్ 25 న  ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డి లేని రుణాల పంపిణీ చేయాలని  డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క  తెలిపారు. సోమవారం రోజున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క  హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డి లేని రుణాలపై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని,మహిళలు చీరల యొక్క రంగు, నాణ్యతల పట్ల సంతోషం వెలిబుచ్చారు. తక్కువ సమయంలో ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేర్చి మరియు అర్హులైన మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న  కలెక్టర్లకు డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు రెండు సార్లు పంపిణీ చేశామని  అన్నారు.  మూడో విడతగా3,57,098 మహిళా సంఘాలకు 304.17 కోట్లు  నేడు విడుదల చేశామని, రేపు నవంబర్ 25న ప్రతి నవయోజక వర్గంలో పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా మంత్రికి, శాసనసభ్యులకు సమాచారం అందించి ఆహ్వానించాలని కలెక్టర్లను కోరారు.



అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్యలను, గ్రామ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని,స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు. వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత,  రాష్ట్ర వ్యాప్తంగా మరియు  ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ చీరల కార్యక్రమం పట్ల మహిళలు సంతోషంగా  ఉన్నారని ప్రతి చోట మహిళల నుండి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి అపూర్వ స్పందన వస్తుందని తెలిపారు. మూడో విడతగా మహిళలకు వడ్డీ లేని రుణాల క్రింద 304 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మహిళల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సీఎస్  కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ 3వ విడత క్రింద మహిళా సంఘాలకు 304 కోట్ల పైగా నిధులు వడ్డీ లేని రుణాల క్రింద  విడుదల చేయడం జరుగుతుందని, వీటిని జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గం వారిగా జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు.వడ్డీ లేని రుణాల కార్యక్రమం పకడ్బందీగా అమలు అవుతుంది అనే సందేశం మహిళలకు వెళ్ళేలా రేపటి కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. వడ్డీలేని రుణాల కార్యక్రమంలో భాగంగా వడ్డీ డబ్బులు ప్రభుత్వం జమ చేసినట్లు మహిళా సంఘాల్లోని సభ్యులందరికీ తెలిసేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. అలాగే ఈ వీడియో కాన్ఫరెన్స్  లో ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు, ఇందిరమ్మ ఇండ్లపై కూడా చర్చించారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 9,10వ తరగతి విద్యార్థులకు మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు  విద్యార్థులకు అందించడం జరుగుతుందని, అర్హులైన  విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకునేలా కలెక్టర్లు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.  పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన 57 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించి పీఎంఏవై 2.వీ అర్బన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులైన  లబ్దిదారులకు గుర్తించి త్వరితగతిన  పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్  (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా పౌర సంబంధాల అధికారి పల్లికొండ నరేష్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల ఆగ్రహం

నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలంటూ నిరసనలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:





కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేసి నాలుగు లేబర్ కోడ్ల రూపంలో అమల్లోకి తీసుకురానున్నట్లు చేసిన ప్రకటనే సింగరేణి కార్మికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. కార్మికుల హక్కులను హరించే ఈ కోడ్లను వెంటనే రద్దు చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ డిమాండ్ చేసింది.సోమవారం యూనియన్ పిలుపు మేరకు ఆర్జీ-1 ఏరియా గనులు, వివిధ డిపార్ట్మెంట్‌లలో పిట్ కమిటీల ఆధ్వర్యంలో అధికారులు కు వినతిపత్రాలు అందజేస్తూ కార్మికులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం మాట్లాడుతూ!!కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం, అలవెన్సులు, ప్లే డేస్ వంటి ఎన్నో హక్కులను కొత్త లేబర్ కోడ్‌లు కాలరాస్తున్నాయని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా పని గంటలను 12 గంటలకు పైగా పెంచే అవకాశం ఉండటంతో లక్షలాది కార్మికులు ఒత్తిడికి గురవుతారని పేర్కొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంగా కార్మికులు సాధించుకున్న హక్కులను నీరుగార్చే విధంగా చట్టాలను తెస్తోందని, ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే సంఘటిత-అసంఘటిత రంగాలన్నింటికీ భారీ నష్టం తప్పదని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రాట్యుటీ, బోనస్, అలవెన్సులు, సమ్మె హక్కు వంటి కీలక హక్కులు కోల్పోయే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. కార్మికులపై దుష్ప్రభావాలు మోస్తున్న ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆఫీస్-బేరర్స్, పిట్ కమిటీ నిర్వాహకులు మాదన మహేష్, రంగు శ్రీను, బోగె సతీష్ బాబు, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, వినయ్ కుమార్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం పాషా, గుర్రం ప్రభుదాస్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, నాయిని శంకర్, గొడిశెల నరేశ్, దొంత సాయన్న, బండి మల్లేష్, బి.సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

పెద్దపల్లి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఖని బార్ ఆగ్రహం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కోర్టు భవన నిర్మాణ అంశంపై అక్కడి న్యాయవాదులపై పెద్దపల్లి ఎమ్మెల్యే చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను ఖండిస్తూ, పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుకు సంఘీభావంగా ఖనిలోని న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా న్యాయవాద సంఘం నాయకులు మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసే రీతిలో ప్రజాప్రతినిధులు మాట్లాడ కూడదని హితవు పలికారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు.విధుల బహిష్కరణతో గోదావరిఖని కోర్టు సముదాయంలోని మున్సిఫ్, సీనియర్ సివిల్, అదనపు జిల్లా జడ్జి కోర్టుల్లో విచారణలు పూర్తిగా నిలిచిపోయాయి. కేసుల పనిచర్య వాయిదా పడటంతో న్యాయవాదులు, వాదిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.బార్ అసోసియేషన్ నాయకులు టి. సతీష్, సంజయ్ కుమార్, ముచ్చకుర్తి కుమార్, పంగ శంకర్, డి. గోపాల్ రెడ్డి, రాగం శ్రీధర్, పులిపాక రాజ్ కుమార్ తో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఇందులో పాల్గొన్నారు

## జీవో 46 ప్రతులను దహనం చేసిన బీసీ నాయకులు

జగిత్యాల, టౌన్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కేంద్రం తహసీల్ చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం రోజున జీవో నం 46 ప్రతులను దగ్దం చేశారు.అనంతరం బీసీ నాయకుడు చింతల గంగాధర్ మాట్లాడుతూ రేపు తెలంగాణ లో జరగబోయే సర్పంచి ఎన్నికలలో బీసీ,ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పరిమితి 50 శాతం కు మించకూడదనే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 విడుదల చేయడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, చట్టబద్ధత లేని జీవోలు నిలువవని తెలిసి ఎన్నికలకు ముందు అడ్డుగోడలు హామీలు ఇచ్చి,మళ్ళీ కోర్టు పరిధిలోకి తీసుకెళ్ళి బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేసిందన్నారు చట్టబద్ధత లేని జీవోలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించలేక,అటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం



ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో బీసీలు బలిపశువులౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు ,జీవో నం 46 ను వెంటనే రద్దు చేసి జీవో నం 9 కు చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల గంగాధర్,గాజుల నాగరాజు, జిల్లా కార్యదర్శి గుగ్గిల్ల సత్యనారాయణ, జిల్లా మహిళ అధ్యక్షురాలు గంగం జలజ,యువజన విభాగం అధ్యక్షుడు బాజోజు ముకేష్ ఖన్నా, పెండెం గంగాధర్,గంగిపెల్లి వేణుమాధవ్, లక్షి   ్మ,విజయ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించిన డీఎస్పీ

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



కరాటేలో జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను మెటుపల్లి

డీఎస్పీ రాములు సోమవారం అభినందించారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ అధ్వర్యంలో ప్రధాన కార్యాలయము హైదరాబాద్ లో శనివారం 22 నవంబర్ న నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో మెట్ పల్లి కేంద్రానికి చెందిన నలుగురు విద్యార్థులు వి.శ్రీకృప, ఎస్.హర్షిని, ఎం. నిఖిల్, బి. శశాంక్ లు ఉత్తీర్ణత పొంది, బ్లాక్ బెల్ట్ లు సాధించిన సందర్భంగా జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ మెట్పల్లి కరాటే శిక్షకులు వంశీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మెట్ పల్లి డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి రాములు జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో విద్యార్థులకు సాధించినా ప్రశంసా పత్రాలు, పథకాలు అందజేసి, అభినందించి సత్కరించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణను ఇచ్చి బ్లాక్ బెల్ట్ సాధనకు కృషి చేసిన మెట్పల్లి బ్రాంచ్ కరాటే మాస్టర్ వంశీ నాయుడు ను డి.ఎస్.పి ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు వంశీ నాయుడు, విశ్వ తేజ,సురేందర్, శ్రీనివాస్, జయప్రకాష్ ,ఆనంద్ కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థుల జీవితంలో కీలకమైనవి

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:** పట్టణం లోని అంబేద్కర్ స్టేడియంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అథ్లెటిక్ పోటీలకు సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ఆటలను ప్రారంభించారు.అనంతరంఅయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూక్రీడలు విద్యార్థి జీవితంలో చాలా కీలకమైనవని, క్రీడల ద్వారా శారీరకంగా ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, క్రమశిక్షణ, నాయ కత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు.ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగ పడ తాయని పేర్కొన్నారు.విద్యార్థులు అవకాశం ఉన్నప్పుడల్లా క్రీడల్లో పాల్గొని తమలోని ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.అథ్లెటిక్స్‌లో మంచి భవిష్యత్తు ఉందని, కృషి చేస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి




లో కూడా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు.ఆటల పోటీలను ప్రారంభించి, వివిధ విభాగాల్లో పాల్గొనే విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపారు.పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు, కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారుఈ కార్యక్రమంలో ఎలేటి ముత్యంరెడ్డి ,ఎంఈఓ చంద్రశేఖర్ ,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కథలాపూర్, ప్రభాతవార్త :** మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్ మండల కేంద్రంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఆయన వివరించారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ రోజు నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యానికి గాను ఇప్పటికే 270 కోట్లు ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమే కథలాపూర్ మండల కేంద్రంలో కేసీఆర్ వచ్చి బస్టాండ్ వద్ద ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తున్నామని చెప్పారు. కానీ గ్రామంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని ఆయన అన్నారు. మీ ఆశీర్వాదం వల్ల ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం లో కథలాపూర్ మండలం పరిధిలో సుమారు 4650 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆర్థిక సహాయం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. 60 సంవత్సరాలుగా అనేక బహుళార్థక ప్రాజెక్టులు శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్ ఎయిర్పోర్ట్ వరద కాలువ వంటి ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టి 22 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పులు కేవలం 10 ఏళ్లలో కేసీఆర్ ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి సంక్షేమ ఎక్కడ ఆపలేదని పేర్కొన్నారు. కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టుకు 367 కోట్లు కేటాయించి ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కథలాపూర్ మండల పరిధిలో ముందు చూపుతో రైతుల ప్రయోజనం కోసం ఆలోచించి 220 సబ్ స్టేషన్ కథలాపూర్ మండలానికి మంజూరు చేయడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 220 కెవి సబ్ స్టేషన్ ఇది మూడవ సబ్స్టేషన్. కథలాపూర్ మండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల లబ్ది పొందేం దుకు సబ్స్టేషన్ పై రాజకీయం చేస్తున్నారని ఎలాంటి రేడియేషన్ సబ్ స్టేషన్ లతో రాదని అభివృద్ధిని అడ్డుకోవడం మానుకోవాలని సూచించారు. అనంతరం కథలాపూర్ మండల శ్రీ శక్తి మండల సమాఖ్య సంఘాన్ని సందర్శించి, వాటి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎమ్మార్వో వినోద్, ఏపీవో రాజయ్య, ఏఎంసీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, ఏఎంసి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, మండల సమాఖ్య కమిటీ అధ్యక్షురాలు సుమలత, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వెలిచాల సత్య నారాయణ, తొట్ల అంజయ్య, నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి, దూలూరి శ్రీధర్, ఆదిరెడ్డి రవి, మహిళా సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెసులో చేరిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని కొలిమికుంట బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు టిపిసిసి మాజీ కో ఆర్డినేటర్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కొలిమికుంట గ్రామ



బి జె పి అధ్యక్షులు కైరీ రామకృష్ణ గౌడ్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులుడాక్టర్ మేడిపల్లి సత్యం కాంగ్రెస్ ఖండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, తాళ్ళపల్లి తిరుపతి గౌడ్, ఏగోళ్లపు రాజు గౌడ్, చొక్కాల లక్ష్మణ్,పోగుల రమేష్,పొత్తూరి తిరుపతి, వడ్లూరి రాములు, బందారం రమేష్, వడ్లూరి నాగరాజు పాల్గొన్నారు

## మహిళల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల, ప్రభాతవార్త,** మహిళలను కోటీశ్వరులుగా చేసి వారి అభ్యున్నతికి పాటుపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, సోమవారం ఆయన మండల కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేశారు, అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు, ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం అందజేసిన వాటి కంటే నాణ్యత మైన చీరలను అందజేస్తున్నామన్నారు, అన్నారు, పేద ప్రజల సంక్షేమం తో పాటు గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు,

## మెట్‌పల్లి వార్త

## పట్టణ సమగ్రాభివృద్ధి సర్వేకు ప్రజలు సహకరించాలి

మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకం కింద మెట్టుపల్లి మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ తయారు చేయుటలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ఐ సాఫ్టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది పట్టణంలో ఈనెల 27 నుండి ఇంటింటి సర్వే చేపట్టనున్నారని మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు మున్సిపల్ పరిధిలోని 26 వార్డులలో డాటా సేకరణలో భాగంగా మౌలిక సదుపాయాలైన రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, ఇంటి నెంబర్లు, ఇంటి యజమాని ప్రాంతం తదితర వివరాల సేకరణకు సాఫ్టెక్ సిబ్బంది సర్వే నిర్వహిస్తారని తెలిపారు. వారికి పట్టణ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

## నిరుపేద కుటుంబానికి సాయం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణంలో ని అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ పల్లవి క్యాన్సర్ తో సోమవారం మరణించింది. ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద మహిళా కుటుంబానికి అంత్యక్రియ నిమిత్తం కట్టెలను అందించారు. నిరుపేదలకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఎల్లవేళలా సాయం అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు సురిగి శ్రీనివాస్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత



**మల్లాపూర్, ప్రభాతవార్త:** మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో స్థానిక ప్రైమరి పాఠశాలలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు త్రాగడానికి ఉప్పు నీరు ఉండడంతో ఆ ఉప్పు నీటిని తాగి చిన్నారులు తరుచు జలుబు, దగ్గు లాంటి వ్యాధులు వ్యాపించడంతో.. అట్టి విష యాన్ని తెలుసుకున్న అదే గ్రామంలో ఉన్న బీజేవైఎం మల్లాపూర్ మండల అధ్యక్షులు పందిరి నాగరాజు వెంటనే స్పందించి వారి సొంత డబ్బులతో సోమవారం మినరల్ వాటర్ మిషన్ ను అమర్చి పిల్లందరికి స్వచ్ఛమైన మంచి నీటిని అందించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థిని విద్యార్థులే కాబోయే తరానికి ఆశ కిరణం అని అలాగే ఉరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు బీజేపీ గ్రామ అధ్యక్షులు క్యాతం రాజేందర్ రెడ్డి, గ్రామ వీడీసీ పెద్ద మనుసులు గంగాధర ప్రభాకర్, కొండ నర్సయ్య, లంబాడిపెల్లి రాజేందర్, పాట్కూరి సంతోష్, పాల్గొన్నారు.

## ముత్యంపేటలో చీరల పంపిణీ

**మల్లాపూర్ ప్రభాతవార్త:** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సోమవారం చీరల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు



ముఖ్య భూమిక ఇస్తున్నాడని బస్సు ఉచితం అలాగే సిలిండర్, విద్యుత్తు మహిళా ప్రభుత్వమని కాబట్టి ప్రభుత్వాన్ని మహిళలు వెంబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

:ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రజల నుండి 143 దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ ...భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద, సహజ బీమాను పెంచగా, దానికి సంబంధించిన పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తో కలిసి



ఆవిష్కరించారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా అధ్యక్షుని కలిసిన గంగపుత్ర సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ని సోమవారం గంగపుత్ర సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు వంగల కనకయ్య, ఆర్గనైజర్ గడప ప్రవీణ్, కోశాధికారి కూర శ్రీధర్,ప్రచారకార్యదర్శి మానుకోల నర్సయ్య,సొసైటీ అధ్యక్షులు వంగల రాజనర్స్ ఉపాధ్యక్షులు కూర కిషన్, సెక్రటరీ గడప రమేష్,మాజీ అధ్యక్షులు మూదరి చిన్న,శ్రీనివాస్,నర్సింగ్, గడప సత్యనారాయణ గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మహిళల సాధికారితే ప్రభుత్వ లక్ష్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మహిళల సాధికరితే లక్ష్యంగా ప్రభుత్వము పనిచేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్ అన్నారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గము హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశానికి ప్రధానమంత్రి అయిన ఇందిరాగాంధీ దేశానికి ఎన్నో సేవలు అందించారని వారి పేరిట రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో పలువురు మహిళలకు



చీరలను అందజేశారు. చీరలు అందించడంపై పలువురు మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, సోషల్ మీడియా నాయకులు శనిగరపు శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు దేశెట్టి రాజశేఖర్, బంగ్ల రాజు గౌడ్, ఎగదండి మహేష్, ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపల్లి లతోపాటు పలువురు నాయకులు స్వశక్తి సంఘం మహిళలు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:




ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు పిలుపునిచ్చారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లకు అనుగుణంగా గ్రామాలవారీగా ఏవిధంగా ముందుకు వెళ్లాలో మండల స్థాయి నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్, పెద్దవేని వెంకటి, కొత్తపల్లి సింగల్ విండో అధ్యక్షులు భూపతి సురేందర్ లతోపాటు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లిలో వార్డు రిజర్వేషన్ లో లోపాలు!

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వెంకట్రావుపల్లి కు అధికారులు ప్రకటించిన రిజర్వేషన్ లలో లోపాలు జరిగాయని గ్రామస్తులు సోమవారం ఆరోపించారు.సోమవారం అధికారులు విడుదల చేసిన రిజర్వేషన్ లలో సర్పంచ్ తో పాటు ఎనిమిది వార్డులకు ప్రకటన జారీ చేశారు.ఎనిమిది వార్డులలో కనీసం ఏ ఒక్క వార్డును కూడా బీసీలకు కేటాయించలేదని ప్రకటనను మాధ్యమాల ద్వారా చూసిన గ్రామ బీసీలు ఒక్క సారి అవాక్కయ్యారు.వారుమాట్లాడుతూ కావాలనే అధికారులు కుట్ర పూరితంగా రిజర్వేషన్ కేటాయించలేదని అనుమానం వ్యక్తం చేశారు.మండల అధికారులను,జిల్లా స్థాయి అధికారులను అడిగితే పొంతన లేని సమాధానం చెపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బీసీ జనాభా ప్రకారం వార్డు రిజర్వేషన్ కేటాయించాలని లేని పక్షములో ధర్నా చెప్పడతామని అధికారులకు సూచించారు.ఇది ఇలా ఉండగా ఇల్లంతకుంట గ్రామంలో



మొత్తం12 వార్డులుండగా పది వార్డులకు మాత్రమే రిజర్వేషన్ లు కేటాయించిన గెజిట్ మాధ్యమాల ద్వారా చక్కర్లు కొట్టడముతో లోపాన్ని గుర్తించిన అధికారులు కొద్ది సేపటికే మళ్ళీ రెండు వార్డుల రిజర్వేషన్ లు ప్రకటించడముతోగ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఏది ఏమైనా అధికారులు రిజర్వేషన్ లలో లోపాలు సరిదిద్దుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం కు అభినందనల వెల్లువ.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన సంగీతం శ్రీనివాస్ ను తంగళ్ళపల్లి మండల పద్మశాలి అధ్యక్షుడు,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరి రమేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ పర్సన్,లీగల్ సెల్ బొద్దుల రాజేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బలపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఇన్ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు 2010 సంవత్సరం కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని జిల్లా టిఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి బోయనగారి నారాయణ డిమాండ్ చేశారు. టిఆర్టిఎఫ్ 80 వసంతాల అభ్యుదయ ఉత్సవాలు పురస్కరించుకొని సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో విద్యా సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 21 న హైదరాబాదులో జరిగే విద్యా సదస్సుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు సర్వీసులో కొనసాగాలన్న ప్రమోషన్ పొందాలన్నా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ క్వాలిఫై కావాలనడం సమంజసం కాదన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో ఉద్యోగం సాధించి 25 సంవత్సరాలు దాటిన తర్వాత కూడా టెట్ క్వాలిఫై కావాలనడం సరైనది కాదన్నారు. ఇట్టి విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ ముందు వారు బోధిస్తున్న విషయాలకు టెట్ సిలబస్ కు సంబంధం లేదన్నారు. కార్యక్రమంలో శాఖ మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టంపల్లి బాలకిషన్, ముత్తయ్య గారి నాగరాజు, జిల్లా కౌన్సిలర్ ప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ లతోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.ప్రతి ఇంటికి ఇందిరమ్మ సన్న బియ్యం, చేనేతతో నేసిన నాణ్యమైన చీరల పంపిణీ కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం,నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురామ్,తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్,సిరిసిల్ల అసెంబ్లీ సోషల్ మీడియా అధ్యక్షులు గుగ్గిళ్ళ అభినయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదది మల్లేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిలివేరి ఎల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు తాడగొండ శ్యామల,చెంచు రేణుక,గుగ్గిళ్ళ సత్యనారాయణ గౌడ్, కొక్కెరాల సూర్యారావు, కొయ్యడ ప్రశాంత్, ఏనుగుల దేవయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## వల్లంపట్లలోఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామములో ఇందిరా మహిళా శక్తి పేరున మహిళా సంఘాల సభ్యులకు సోమవారం చీరలు పంపిణి చేశారు.అన్ని మహిళా సంఘాల్లో ఉన్న 810 మంది సభ్యులకు గాను745 చీరలు అందుబాటులో ఉన్నాయని ఐకెపి సిబ్బంది తెలిపారు.సంఘ సభ్యులు కాకుండా దాదాపు 300 మంది వృద్దులు సంఘంలో లేని ఉన్నారన్నారు. కేటాయించిన చీరలను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోసి ఏ లు మంద అనిత,బంగారి అంజలి,మహిళా సంఘాల సభ్యులు దొడ్ల లావణ్య,అనిత,స్వప్న, రాజవ్వ,కొమురవ్వ,నాయిని లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను సోమవారము పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చి తరలి వెళ్లే క్రమంలో వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో కోడిగుడ్లు మరియు అల్పాహార బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.10 వేల వేతనము చెల్లించాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో కార్మికులు రేఖ, మహేశ్వరి, రాజమణి, లక్ష్మి, సునీత, కీర్తన, లావణ్య, నరసవ్వ, లలితలు ఉన్నారు.

# మహిళలను ఉన్నత స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- మహిళలు అన్ని రంగాలలో రాణించాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఎండపెల్లి మండల కేంద్రంలోని రాజారాం పల్లి గ్రామంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూచీరల పంపిణీ కార్యక్రమం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా అధికారులు సమన్వయం చేసుకుని ప్రతీ రోజు అందజేసి కు పూర్తయ్యే విధంగా పంపిణీ చేసి పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను మరియు ఫోటో ను మొబైల్ యాప్ లో పొందుపర్చాలని ఆదేశించారు.తదనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్, డి ఆర్డీవో రఘువరన్,ఎమ్మార్వో అనిల్, ఎంపిడివో కృపాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ సమాఖ్య , తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తా

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు విద్యారంగంలో న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసి యేషన్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు,మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి ఎమ్మెల్యే మాట్లాడుతూ సి ఎస్ ఐ చర్చి లో అందించిన వైద్య సేవలు మరువలేనివి అన్నారు.చర్చి నుండి కమ్యూనిటీ హాల్ వరకు సి సి రోడ్డు మంజూరుకు కృషి చేస్తా..క్రిస్టియన్ సర్టిఫికెట్ బిసిఇ విషయంలో సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలి..సివిల్స్ కోచింగ్ విషయం లో సైతం క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తా..మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలి...భారత దేశ సమైక్యత కు అన్ని మతాల వర్గాల ప్రజలు కృషి చేయాలి.నియోజకవర్గం లో అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది...కుల మతాల తో రాజకీయాలు చేసేవారి పట్ల అప్రమత్తం గా ఉండాలి.అన్ని ధర్మాలలో చెప్పే నీతి మానవ సేవే మాధవ సేవ అనేది గుర్తెరిగి పని చేయాలి అని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కూతురు రాజేష్, అధ్యక్షులు జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ.డా. ఆర్.జీవ రత్నం,ప్రధాన కార్యదర్శి పాస్టర్ సిల్వన్,ముఖ్య సలహాదారులు బ్రదర్ సతీష్,సలహా దారులు దయానంద్ ,బిన్నీ,ప్రభు చరణ్,విఘ్నేష్, జాకరయ్య,సునంద, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు




# పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# నూతన డిసిసి అధ్యక్షులు నందయ్యకు అభినందనలు

## డీసీసీ అధ్యక్షుడిని అభినంధించిన వేముల సుభాష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నూతన డీసీసీ అధ్యక్షులుగాజంగి నందయ్యా నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపడనుందని బుగ్గారాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు.జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నేత గాజంగి నందయ్యాను బుగ్గారాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అభినందించారు.జగిత్యాల డీసీసీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నందయ్యాను నియామకం చేయగా సోమవారం జగిత్యాలలోని డీసీసీ అధ్యక్షుడీ ఇంటికి వెల్లిన సుభాష్ అభినందనలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా వేముల సుభాష్ మాట్లాడుతూ నూతన డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్యా ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్ట పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గత కొన్నేళ్లుగా నందయ్యా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సేవాలాందించగా అధిష్టానం గుర్తించి బీసీ నాయకుడికి డీసీసీ అధ్యక్షులుగా నియమించడం పార్టీలో నూత్నుత్సాహం నింపిందన్నారు. నందయ్యాను డీసీసీ అధ్యక్షులుగా నియమించిన జాతీయ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,నియమాకానికి సహకరించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి లకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

# దుబాయిలో హత్యకు గురైన వ్యక్తి భార్యకు ప్రీ ప్రైమరీ టీచర్ ఉద్యోగం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;




ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, దుబాయిలో హత్యకు గురైన ఒక తెలంగాణ కార్మికుడి భార్యకు ప్రభుత్వం నిర్మల్ జిల్లాలో ప్రీ ప్రైమరీ టీచర్ ఉద్యోగం ఇచ్చింది. ఇటీవల ఆమె హైదరాబాద్ లోని సీఎం ప్రవాసీ ప్రజావాణి లో, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ని కలిసి ఉద్యోగం ఇవ్వాలని వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో సీఎంఓ చొరవతో ఫైలు వేగంగా కదిలింది. దుబాయి లోని ఒక బేకరీలో సహోద్యోగి అయిన ఒక పాకిస్తాన్ ఉన్మాది చేతిలో ఏప్రిల్ 11న కత్తిపోట్లకు గురైన నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్ లు ప్రాణాలు కోల్పోయారు. మృతుడు అష్టపు ప్రేమ్ సాగర్ భార్య ప్రమీల సోమవారం నిర్మల్ జిల్లా సోన్ మండలం కూచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ టీచర్‌గా ఉద్యోగంలో చేరారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన డీఇ గంగారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేసిన జగిత్యాల ఎలెక్ట్రికల్ డి ఈ గా నూతనంగా నియామకం అయిన గంగారం . ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి శ్రీరామ్ భిక్షపతి దుమాల రాజ్ కుమార్ నరేందర్ రావు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

## పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం



కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్ లత,బి.రాజగౌడ్, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:

నేటి నుండి తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో జిల్లాలో



జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్17 బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు విద్యార్థి సి.హెచ్.హేమంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు,డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, కె.హన్మంతరావు అభినందించారు.

## మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్ జన్మదిన వేడుకలు..

### వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ..

మానకొండూర్ ,ప్రభాతవార్త:

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్ జన్మదిన వేడుకలను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్



ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా లింగమూర్తి పటేల్ మాట్లాడుతూ ముక్కెర సతీష్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని, ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కాలువ మధుబాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తాడిచెర్ల రమేష్, మహేష్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:

హైదరాబాదులో జరిగిన అండర్ 19 ఎస్ జిఎఫ్ చదరంగం పోటీలో కరీంనగర్ చెందిన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎంపికైనట్టు చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు.బాలుర విభాగంలో సుప్రీత్,సాత్విక్,బాలికల విభాగంలో శ్లోకయుక్తి,జి మేఘసంహిత ఎంపికయ్యారనీ తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో కర్ణాటకలో జరిగే జాతీయస్థాయి పోటీలో తెలంగాణ తరఫున ఆడుతున్నారన్నారు. ఎంపికైన క్రీడాకారులను జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సృజన్ కుమార్ కోచ్ లు అనూష్ ,అభిరామ్ ,రేవిక్ , ప్రభు , శ్రీనిజ, స్వాతి, సిరి మేఘన, వరుణ్,తదితరులు అభినందించారు.



## కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నగర వ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగం " బెట్టర్ స్పేసెస్... బెట్టర్ కేఎంసి " స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సోమవారం టవర్ సర్కిల్, కమాన్ ప్రాంతం, మంచిర్యాల చౌరస్తా, కోర్టు చౌరస్తా వివిధ ప్రాంతంలోని 44



భవనాలలో తనిఖీలు నిర్వహించారు. 24 భవనాలలో అనేక అక్రమాలను తనిఖీ బృందం గమనించి వాణిజ్య భవనాలకు నోటీసులు జారీ చేశారు. సెల్లార్ల అనధికార వినియోగాన్ని నిలిపివేసి, వాహన పార్కింగ్ కోసం పునరుద్ధరించాలని వారిని ఆదేశించారు. నిర్ణీత కాలపరిమితిలోపు నివేదికను సమర్పించాలని భవన యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు పాటించకపోతే మున్సిపల్ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయనీ సూచించారు . బెట్టర్ స్పేసెస్ బెట్టర్ కేఎంసి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు...

## ముందుగా రోడ్లు మరమ్మత్తులు చేపట్టండి..

**ఇందిరమ్మ చీరలు పేరుతో,మహిళా సంఘాలకు యూనిఫాం అందజేత**

**రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముందుగా మరమ్మత్తులు చేపట్టలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు..సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ పత్తి ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి వస్తే 7 క్వింటాళ్లే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు.మిగతా పత్తి ఎవరు కొనుగోలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.60 శాతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నదని,కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాలలో ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదన్నారు.రైతుబంధుకు ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు.స్థానిక ఎన్నికల కోసమే ప్రభుత్వం బోనస్ నాటకం ఆడుతుందన్నారు.మనకొండూర్ నియోజకవర్గం లోని 6 మండలాల్లోని ప్రజలు రోడ్లను మరమ్మత్తులు చేయాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ తన స్వలాభం కోసం ఊటూరు ఇసుక క్వారీకి రోడ్డు వేసుకున్నారని ఆరోపించారు.తిమ్మాపూర్ మండలంలోని కొత్తపెల్లి వాగులో నీటి నుండి ఇసుకను తీసి అమ్ముకున్న ప్రభుత్వాన్ని ఎక్కడ చూడలేదని అన్నారు.ఇసుక క్వారీ నుండి ఎమ్మెల్యే 30!! వాటా తీసుకుంటున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు ఆడబిడ్డలందరికి పంపిణీ చేశాడని,ఇప్పుడు ఇందిరమ్మ చీరలు అని చెప్పి మహిళా సంఘాలకు యూనిఫామ్ ఇస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ తన స్వలాభం కోసం కాకుండా ప్రజల కోసం,అభివృద్ధి పనులపై దృష్టి సారించాలన్నారు. పల్లెల్లోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. మాన కొండూర్ నుండి వెల్ది, లక్షీ మ్మపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం చేపడితే స్థానిక ఎన్నికల్లో వెల్ది, లక్షీ మ్మపూర్, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పూర్తిగా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో రోడ్లు మరమ్మత్తులు నిర్మాణం చేపట్టకుంటే బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన , ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ఈసమావే శంలో మాజీ జడ్పీటీసీ,పార్టీ మండల అధ్యక్షుడు తాళ్ల పెల్లి శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,పాశం అశోక్ రెడ్డి, మండల నాయ కులు శాతరాజు యాదగిరి,ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నెల్లి మురళి, సందీప్, పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్షీ మ్మకిరణ్, అధికారులకు



సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 352 దరఖాస్తులు వచ్చాయి.అందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 67, హౌసింగ్ శాఖకు సంబంధించి 74 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై స్పెషల్ డ్రైవ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు సోమవారం



నగరంలో సానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.టవర్ సర్కిల్ పరిసర ప్రాంతంలోని పలు దుకాణాలను పరిశీలించిన అధికారులు, పెద్ద మొత్తంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలో భాగంగా ఒక దుకాణంపై 17 వేల రూపాయల జరిమానా విధించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, పర్యావరణ రక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ ఆపరేషన్‌లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు స్వామీ, రమేష్, పారిశుధ్య సిబ్బంది,డిఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నారు.

## మండల సీనియర్ నేత గోపు రాజిరెడ్డి మృతి..

### అంతక్రియలో మాజీ ఎమ్మెల్యే రసమయి..

మానకొండూరు, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రంగపేట గ్రామానికి చెందిన టిడిపి మండల సీనియర్ నేత గోపు రాజిరెడ్డి(85) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడు గోపు రాజిరెడ్డి టిడిపి పార్టీ లో 30 ఏళ్లుగా జెండా మోస్తూ, పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేశాడని, పార్టీ నేతలకు నమ్మిన నాయకుడిగా 20 ఏళ్లుగా టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ప్రజలకు సేవలందించారు. మృతుడు కుమారుడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఈశ్వర్



రెడ్డిని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ నేతలు పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం రాజిరెడ్డి అంత్యక్రియలో మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పిటిసి,మండల బిఆర్ ఎస్ నేతలు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పోలాడి రామారావు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఇండ్లు నిర్మించుకున్న పేదల కళ్లల్లో.. ఇందిరమ్మ ప్రతిరూపం కనిపిస్తుంది..

## కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్.. అర్హులందరికి ఇండ్లు ఇస్తాం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారిద్రరేఖకు దిగువన ఉన్న ఇండ్లులేని నిరుపేదలందరికి ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి మొదటి విడుతగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కావచ్చినవి అని, చాలా గ్రామాలలో నిర్మాణం పూర్తయిన పేదలు ముహుర్తాలు చూసుకుని గృహాప్రవేశాలకు అహ్వానించడం ఆ పేదల కళ్లల్లో ఇందిరమ్మ ప్రతిరూపం ఇంటింటా కనిపిస్తుందని అదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు దీవెనలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ అన్నారు. సోమవారం శుభ ముహుర్తాలు ఉండడంతో జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న పలువురు లబ్ధిదారులు గృహాప్రవేశం చేసుకోవడంతో ఆహ్వానమేరకు ఓడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరి ఇండ్లలోకి వెళ్లి ప్రణవ్ బాబు చేతుల మీదుగా రిబ్బన కట్ చేసి ప్రారంభించి, ప్రతి ఇంటి దంపతులకు వస్త్రాలు సమర్పించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా గృహా ప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారులు ప్రణవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నుదుట తిలకం దిద్ది ధన్యావాదాలు తెలుపుకున్నారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు కళలో కూడా ఇండ్లు కట్టుకుంటామో.. లేదో.. అని అనుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యమైందని పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి గురికావడం తనను కలిచి వేసిందని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని స్వచ్ఛందంగా లబ్ధిదారులు గృహాప్రవేశాలకు తనను ఒక కుటుంబ సభ్యునిగా పిలవడం చూస్తుంటే ప్రతి కుటుంబానికి ఎదో ఒక స్థాయి ఇళ్లు వారి జీవితంలో ఎంత ముఖ్యమో అర్దమవుతుందద్నారు. గృహా ప్రవేశాలకు పిలిచిన లబ్ధిదారులు, పూలమాలలతో, కొలాటాలతో ప్రణవ్‌ను స్వాగతం పలకడం, గండ్రపల్లి గ్రామంలో తన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మొదటి విడుతలో హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే.. రానున్న మరో విడుతలో మరిన్ని ఇండ్లు కేటాయిస్తామని ప్రణవ్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వగా, పది సంవత్సరాల తర్వాత తిరగి ఇందరిమ్మ ఇండ్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్దికి నిలువెత్తు దర్పణం అన్నారు. గృహాప్రవేశ స్థలంలో లబ్ధిదారులు భావోద్వేగానికి గురికావడం ప్రణవ్‌బాబు నిబ్బరంతో వారిని భరోసా కల్పిస్తూ హక్కున చేర్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులకు ప్రణవ్‌బాబు నియోజకవర్గంలో సొంతింటి కలను నిజం చేసుకున్నామని ప్రభుత్వం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొలుగూరి సదయ్య, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, బొంగోని వీరన్న, సందమల్ల బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురాము, యూత్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ సజ్జు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్‌రావు, యండి సలీం, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మహిళ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.



హుజూరాబాద్ వార్త

## కేంద్ర మంత్రి సంజయ్ ను కలిసిన మల్లారెడ్డిపల్లి వాసులు

వీణవంక, ప్రభాత వార్త:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని జమ్మికుంటలో సోమవారం మండల బిజెపి నేతలైన బత్తిని నరేష్, నర్సింహ రాజు, పుప్పాల రఘు, కర్ర నాని, వీణవంక మండలం లోని మల్లారెడ్డి పల్లి వాసులు కలిసి మల్లారెడ్డి పల్లి నుండి చల్లూరు కు ఆర్ అండ్ బి రహదారి, గ్రామంలో అంతర్గత సిసి రోడ్ ల గురించి ఆయనతో మొరపెట్టుకున్నారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్థులు తెలిపారు.



# సర్కార్ దవాఖానలలో.. సూది, దూది మందులు లేని పరిస్థితులు.. ప్రజలు నమ్మకం కోల్పోతారు..

## కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మిషన్‌ను.. సద్వినియోగం చేసుకోండి..

## ప్రభుత్వానికి బండి సంజయ్ హితవు..

## నాలుగు కోట్ల రూపాయలతో జమ్మికుంట, హుజురాబాద్, హుస్నాబాద్ ఆసుపత్రిలకు వైద్యపరీకరాలు అందజేత..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో సర్కార్ దావాఖానాలు అంటేనే ప్రజలు మళ్లి వెనుకడుగు వేసే పరిస్థితులు దాపరించాయని సర్కార్ ఆసుపత్రులలో సూది, దూవి, మందులు లేని పరిస్థితులు నెలకొనడంతో ప్రభుత్వ దావాఖానాలపై ప్రజలకు నమ్మకం పోతుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసి గ్రామీణ ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని విధాల వైద్య పరీకరాలు, మందులు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య కమీషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హితవు పలికారు. సోమవారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వైద్యశాఖ అధికారులు సందర్శించారు. కేంద్ర ఫ్రభుత్వ ఆరోగ్య మిషన్ పథకం కింద నాలుగు కోట్ల విలువైన వైద్య పరికరాలను మంత్రి బండి సంజయ్‌కుమార్ ఒక్కొక్క ఆసుపత్రికి కోటి రూపాయల విలువైన వైద్య పరీకరాలను జమ్మికుంట, హుజురాబాద్, హుస్నాబాద్ ఆసుపత్రులలో అందించారు. ఆ పరికరాలను మంత్రి బండి సంజయ్ కుమార్, కలెక్టర్ చేతుల మీదుగా జమ్మికుంట, హుజురాబాద్‌లో ప్రారంబించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఎంపి సొంత నిధులు సిఎస్ఆర్ ఫండ్స్‌తో ప్రభుత్వ ఆసుపత్రులలో మౌళిక సదుపాయాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సక్కార్ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి రోగులకు వైద్యలు టెస్టుల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులకు పంపవద్దని డాక్టర్‌లను ఆధేశించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేదే పేదలు రూపాయి ఖర్చు లేకుండా చూసుకోవాలని సంజయ్‌కుమార్ సూచించారు. హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు ఇసిజి మిషన్, అల్ట్రాసౌండ్ మిషన్, మల్టీపురా మానిటర్, ఆటో క్లేవ్ (లార్జ్) దయా థెర్మామిషన్, అనెస్తిషియా వర్క్ స్టేషన్, ఈఎన్టి హెడ్‌లైట్, ఫెడల్ మానిటర్, సహా మొత్తం ఒక్కొక్క ఆసుపత్రికి 15రకాల వైద్య పరీకరాలను అందజేసినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ వివరించారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో తాను మొదటి నుండి విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించానని, ఇప్పటికే దాదాపు 20వేల మంది విద్యార్థులకు ఉచితంగా బ్రాండెండ్ సైకిళ్లను అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ పరిధిలో తొమ్మిది తరగతి విద్యార్థులకు సైకిల్‌లు ఉచితంగా పనిచేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. రానున్న విద్యాసంవత్సరం ఆరంభంలో ప్రభుత్వ స్కూల్‌లో 1వ తరగతి నుండి ఆరోవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి వారి చదువుకు ఉపయోగపడే కిట్ బ్యాగులను అందిస్తానన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి స్థితిగతులపై వైద్యులు, సిబ్బందితో మంత్రి బండి సంజయ్ రివ్యూ చేసారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు నెంబర్1గా ఉండాలని ఆయన వైద్యులకు విజ్ఞప్తి చేసారు. దూరదృష్టవశాత్తు కొన్ని చోట్ల అంబులెన్సులు ఇచ్చిన వాడుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, సంపెల్లి సంపత్‌రావు, కంకణాల సురేందర్ రెడ్డి, ఉడ్గుల మహేందర్, బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రామారెడ్డి, ఇటుకల స్వరూప, జిల్లా డిఎంఆండ్‌హెచ్‌వో వెంకటరమణ, డిసిహెచ్‌వో కృష్ణ ప్రసాద్, ఆర్డివో రమేష్‌బాబు, తహసిల్దార్ వెంకట్ రెడ్డి, సూపరిండెంట్లు శ్రీకాంత్ రెడ్డి, నారయణరెడ్డి,

**కమీషన్‌ల కోసం చెక్‌డ్యాంలు కట్టి వాటిని కూల్చడంపై కేంద్ర మంత్రి ఆగ్రహాం..**

హుజురాబాద్ నియోజకవర్గంల పరిధిలోని మానేరు వాగుపై రైతాంగం కోసం, పశుపక్షాదుల కోసం సమృద్ధిగా నీళ్లు ఉండాలని వాగుపై నీళ్లు వృదా పోకుండా చెక్‌డ్యాంలో నిల్వ చేసేందుకు ప్రభుత్వం చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి.. అప్పటి ప్రభుత్వం కమీషన్ల కోసం నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేసిందని కొంత మంది చెక్‌డ్యాంలను కూల్చివేసినట్లుగా ఫిర్యాదులు అందాయని దీనిపై సమగ్ర న్యాయ విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం బడా కాంట్రాక్టర్లకు ఎప్పటకప్పుడు బిల్లులు చెల్లిస్తూ వీరికి వచ్చే కమీషన్లు ఆగడం లేదని, నాసిరకం పనులు చేస్తున్నారని, చెక్‌డ్యాంలు కూలిపోతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. గత ఆరు నెలలుగా పలు చెక్‌డ్యాంలపై ఫిర్యాదులు వస్తున్నాయని అయిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మంత్రి బండి సంజయ్ తీవ్రంగా దుయ్యబట్టారు. గతంలో సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో చెక్‌డ్యాంలు కూలిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే డ్యాంలు కూలిపోవడంపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేసారు.

**జమ్మికుంట రైల్వేస్టేషన్ ఆధునీకరణ..**

దక్షిణ మధ్య రైల్వేలోని ఖాజీపేట-బలార్షా సెక్షన్‌ల మధ్య రామగుండం తర్వాత అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే జమ్మికుంట రైల్వే స్టేషన్‌కు కేంద్ర ప్రభుత్వం మరిన్ని నిధులతో ఆధునీకరణకు

ప్రతిపాదనలు పంపడం జరిగిందని, రానున్న రోజుల్లో జమ్మికుంట రైల్వే స్టేషన్ మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దుతామని, పట్టణంలో స్పోర్ట్ స్టేడియం నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరలోనే పనులు చేపడుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. దేశంలోని నలుమూలాలకు కరీంనగర్ ప్రాంత ప్రజలు ప్రయాణించడానికి మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైలు బండ్లను జమ్మికుంట స్టేషన్‌లో ఆగేవిధంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు.





# మహిళా ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్**

**రూ.2 కోట్లతో రాజీవ్ గాంధీ మహిళా భవన్‌కు శంకుస్థాపన**

**13 వేల మంది మహిళలకు ఇందిర మహిళా శక్తి' చీరల పంపిణీ**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరూ తమ ఆడబిడ్డలేనని, వారి ఆర్థికాభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రామగుండం శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఉద్ఘాటించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు.అంతర్గాం మండల కేంద్రంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ మహిళా భవన్‌కు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ తన సతీమణి మనాలి ఠాకూర్తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రధాన



చౌరస్తాలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 1266 సంఘాలకు చెందిన మొత్తం 13,004 మంది మహిళలకు చీరలను అందజేశారు.నాణ్యమైన చీరలు పంపిణీ....ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... మహిళల గౌరవాన్ని కాపాడే విధంగా, నాణ్యమైన వస్త్రాలతో 'ఇందిర మహిళా శక్తి' చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నాసిరకం చీరలు ఇచ్చి మహిళలను మోసం చేసిందని విమర్శించారు. ఆడబిడ్డలకు చీర సారే ఇచ్చి గౌరవించుకోవడం తెలంగాణ సాంప్రదాయమని, అందుకే మహిళాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించింది లేదు

**పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి**

**గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించింది లేదని పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి హెచ్చరించారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను డిసిపి సోమవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులుపై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతోపాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు ఉన్నాయి, సెక్టార్ వారిగా ఎస్ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ



షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్ఐలని అడిగి తెలుసుకున్నారు. గంజాయితోపాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలన్నారు. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డిసిపి వెంట గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, సిఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ భీమేష్, రమేష్, అనూష, ఉన్నారు.

# స్వాతంత్రం రాకముందు నుంచి ఉన్న కార్మిక చట్టాలను మారిస్తే ఊరుకోం

**ఎఐటియుసి ఆధ్వర్యంలో గనులు, డిపార్ట్‌మెంట్‌లలో నిరసనలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



స్వాతంత్రం రాకముందు నుంచి ఉన్న కార్మిక చట్టాలను మారిస్తే ఊరుకోమని సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు అన్నారు. కార్మిక లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల వ్యతిరేకిస్తూ సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపి, అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కోడ్లలో ప్రస్తుతం అమలులో ఉన్న పరిశ్రమల విధానాల చట్టం, ఫ్యాక్టరీ చట్టం, వేతన చట్టం, గ్రాట్యుటీ చట్టం, మైన్స్ చట్టం వంటి చట్టాల ద్వారా కార్మికులకు ఉన్న పలు ప్రధాన హక్కులు కొత్త కోడ్ల వల్ల బలహీన పడనున్నాయని, దీనివల్ల సింగరేణి ఉద్యోగుల సంక్షేమంపై నేరుగా ప్రభావం పడుతుందన్నారు. కార్మిక కోడ్లు రద్దుకు సింగరేణి ఉద్యోగులు మాత్రమే కాక దేశంలో ఉన్న అన్ని వర్గాల ఉద్యోగులకు వారి ప్రయోజనాలను రక్షించేందుకు 29 కార్మిక చట్టాల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కార్మిక వర్గ ప్రయోజనాలు, సంరక్షణ కోసం కార్మిక సంఘ ప్రతిఘటనలను యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, కందుకూరి రాజారత్నం, అన్నారావు, శ్యాంసన్, గంధం సాంబశివరావు, మోటపలుకుల మహేందర్, సెగ్గం శంకర్, బొంత రాజు, రాజసాగర్, కుమారస్వామి, సదయ్య, వెంకటేష్, శ్రీధర్, రమేష్, కొమురయ్య, క్రిష్ణ, దేవేందర్ సింగ్, వెంకట్రావు, మల్లేష్, రాకేష్, మహమ్మద్ అలీ, కుమార్, కిషోర్ తదితరులున్నారు.

# కార్మిక వర్గాన్ని కట్టుబానిసలు చేసేందుకు కేంద్ర కుట్రలు

**ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

బడా పెట్టుబడిదారుల ముందు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. సింగరేణి ఓసిపి 1 సైట్ ఆఫీస్ వద్ద సోమవారం కార్మికులతో మాట్లాడారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చేందుకు నోటిఫికేషన్లు జారీ చేసిందన్నారు. లేబర్ కోడ్లు అమ్మలైతే కార్మిక వర్గం బానిసలవుతారని, హక్కులు కాలరాయబడుతాయని అన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండి లేబర్ కోడ్‌లను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. నేడు ఓసిపి 1లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. దీనికి కార్మిక



సంఘాల జెఎసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం, రమేష్, రాంచందర్ రావు, కొండల్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# టిబి ముక్తి భారత్ అభినయ్ కార్యక్రమం

కాల్వశ్రీరాంపూర్.ప్రభాతవార్త:



మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో టిబి ముక్తి భారత్ అభినయ్ కార్యక్రమములో భాగంగా సోమవారం ఛాతి ఎక్రే, తేమడ పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధి కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు హెచ్.ఈ ఓ లక్ష్మణ్ తెలిపారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమ టలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు కనబ డితే టీబీ వ్యాధిగా గుర్తించవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ మం దులు ఉచితంగా అందివ్వనున్నట్లు తెలిపారు. 101 మందికి ఎక్రే వైద్య పరీ క్షలు నిర్వహించినట్లు హెచ్ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి, శైలజ, స్టాఫ్ నర్స్ సౌమ్య, గ్రామ కార్యదర్శి శ్రావణ్, ఆశలు రజిత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ కల

గోదావరిఖని, ప్రభాతవార్త:



చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో" అని కందుకూరి వీరేశలింగం పంతులు జ్ఞానానికి ప్రాధాన్యత చాటారు. పుస్తకాలు, గ్రంథాలయాలు లేని సమాజానికి నిజమైన అభివృద్ధి అసాధ్యం అని భావిస్తున్న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.మైనింగ్ జిల్లాల్లో లక్ష కోట్లు, మన గోదావరిఖనికి ఏం?దేశవ్యాప్తంగా మైనింగ్ ప్రభావిత 600కు పైగా జిల్లాల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) నిధుల్లో లక్ష కోట్లు పైగా జమయ్యాయని కేంద్ర బొగ్గు, గనులశాఖ తెలియజేసింది.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య సందర్శించారు. ఈ మేరకు పాఠశాలలో కరీంనగర్ రూరల్ చొప్పదండి మండలాల ఉపాధ్యాయులకు హిందీ సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ సమావేశము జరుగుతుండగా, ఈ సమావేశమునకు హాజరై, పలు సూచనలు సలహాలు అందజేశారు. స్కూలు కాంప్లెక్స్ సమావేశంలో చర్చించిన పలు అంశాలను తరగతి గదిలో బోధించాలని, ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల పైనే ఉందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలియజేశారు. అనంతరం రుక్మాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, తరగతి గదిని ఉపాధ్యాయుల బోధనని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కర్ర అశోక్ రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ మిల్కూరి శ్రీనివాస్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, రిసోర్స్ పర్సన్స్ సుంకె ఉమాదేవి, అబ్దుల్ భాషిత్, ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు గసికంటి యశోద పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ

హలో మాల చలో ఢిల్లీ కి బయలుదేరిన మాల మహానాడు నాయకులు



**చొప్పదండిరామడుగు ప్రభాతవార్త,** జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న ఉండడం తో మాల నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన జాతీయ మాలమానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షు కాడె శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక ఆంజనేయులు, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కునమల్ల చంద్రయ్య, మానకొండూర్ ఇంచార్జ్ లింగం కుమార్, హుజూరాబాద్ ఇంచార్జ్ జిల్లా జూపాక శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ఇరుకుల యాదగిరి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, టౌన్ ప్రెసిడెంట్ సంబోజి సునీల్, కునుమల్ల చందు గుంటపల్లి రవీందర్, తాళ్ల అంజయ్య సురేష్, దిలీప్, ప్రవీణ్, న్యాత రాజేందర్, యాలాల రమేష్, లింగం కుమార్, దొంత కనకయ్య ,సుంకె కిరణ్, కర్ర మణికంఠ, రొడ్డ మహేష్ ,రొడ్డ చంద్రశేఖర్, మాషం అనిల్, ఎలుక ప్రేమ్ చంద్, రొడ్డ అజిత గాజుల ధర్మేందర్, మల్లం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి కొట్టే చంద్రయ్య చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక నిరుపేద ఆత్మహత్య చేసుకోగా చెల్లించి పోయిన కొట్టే చంద్రయ్య ఆ కుటుంబానికి చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు ఆర్ జి ఎన్ హ్యూమన్ రైట్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొట్టే చంద్రయ్య ఆత్మహత్య చేసుకున్న బిసికాలనీకి చెందిన సూర విజయ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మృతుని కుటుంబానికి 50 కిలో ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శికొట్టే అశోక్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, చొప్పదండి పట్టణం సోషల్ మీడియా ఇన్చార్జ్ కళ్యాణపు శ్రీనివాస్ మహమ్మద్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

# అనాధగా మారినా సాద్విన్‌కు ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ సాద్విన్ కుమార్ తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారడంతో ఆర్థిక చేయూత అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు రాగంపేట ఆర్యవైశ్య సొసైటీ అధ్యక్షుడు నలుమాచు రాధా మనోహర్ 12000 నగదును అందజేసి అనాధకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ తాజా మాజీ సర్పంచ్ మామిడి లతా రాజేశం , తాజా మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి , ఉద్యమ కవి గాయకులు మావురాల ఎల్లమ్మ ఫేమ్ టీ.పీ.సీ.సీ సంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, ఉపాధ్యాయులు సాయన్న, బిజిలికనుకయ్య , శశికళ, విజయలక్ష్మి,అంగన్వాడి టీచర్ సరోజన, కల్లెం లచ్చిరెడ్డి, ఎలిగేటి మల్లేశం, దీకొండ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సందర్శనతో విజ్ఞానం మరింత పెంపు

సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తేనే విజ్ఞానం మరింత పెంపొందుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులను చొప్పదండి పట్టణంలో క్షేత్రస్థాయి పర్యటన కోసం తీసుకెళ్లగా ఆయన మాట్లాడారు విద్యార్థి దశలోనే అన్ని విషయాలపై విద్యార్థులు అవగాహన పెంపు కోవాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు చొప్పదండి పట్టణం లోని బ్యాంకులను ఏటీఎం పనితీరును రైస్ మిల్లులను పలు వాణిజ్య సముదాయాలను సందర్శించి పలు విషయాలను విద్యార్థులు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

# నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా చేసి చూపిస్తా

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా చేసి చూపిస్తానని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు రుక్మాపూర్ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అదనపు జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే గారితో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి వెదురుగట్ట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన , నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ నాయకులు మద్దసాని రంగన్న కర్రె శ్రీనివాస్ మునిగాల చందు గౌడ్ మునిగాల రాజేందర్ పురం రాజేశం మావురం రాములు గుర్రం రమేష్ గౌడ్ కునమల్ల రాజశేఖర్ నల్లల అఖిల్ ఆకుల సతీష్ పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు

# ఈనెల 26 నుండి సీసీఐ పత్తి కొనుగోలు

ప్రత్యేక శ్రేణి అధికారి ఎల్ రాజేశ్వరి

**చొప్పదండి ప్రభాతవార్త,** ఈనెల 26 నుండి సీసీఐ పత్తి కొనుగోలను చేపడుతుందని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి అధికారి ఎల్ రాజేశ్వరి తెలిపారు ఈ మేరకు సిసిఐ అధికారుల నుండి నికిత పూర్వకంగా వచ్చిందని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పత్తి క్రయవిక్రయాలను జరుపుకోవాలని తెలిపారు 8060 రూపాయలు చెల్లిస్తారని పేర్కొన్నారు రైతులు స్లాట్ బుక్ చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సీసీఐ లోనే పత్తి కొనుగోలు చేసుకుంటే గిట్టుబాటు వస్తుందని సూచించారు రైతులు తక్షణమే స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు

# బీసీలకు వార్డులు కేటాయించాలి

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండలం రేవెల్లి గ్రామానికి సంబంధించిన వార్డు సభ్యుల రిజర్వేషన్లు కనీసం ఒక్క స్థానం కూడా బీసీకి కేటాయించకపోవడంతో ఆర్డీవో కువినతి పత్రం సమర్పించి రెండు స్థానాలు బీసీల కేటాయించాలని కోరారు. గ్రామంలో బీసీల సంఖ్య 400 పైచిలుకు జనాభా 281 ఓట్లు కలిగి ఉన్నామని కనీసం ఒక్క స్థానం కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్క రెడ్డి బంధా రవు అజయ్ కుమార్ గౌడ్ చేగంటి రవీందర్ శ్రీనివాస్ గౌడ్ మధు సూదన్ గ్యాజంగి అనిష్ నంపెల్లి సంతోష్ అంజయ్య మహేష్ సతీష్ పాల్గొన్నారు

వేములవాడ వార్త

# పేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇళ్లు

**- ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం నిలువ నీడ లేని పేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొంటుందని ఆయన చెప్పారు. సోమవారం వేములవాడలోని తిప్పాపూర్‌లో సగ్గు లావణ్య శ్రీనివాస్ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహ ప్రవేశం చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి, వారి ఆనందంలో



భాగస్వామ్యం అయ్యారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవ ప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు.

## రామన్నపేట..ఆరెడ్డిపల్లె రహదారి పనులు ప్రారంభం

చందుర్తి ప్రభాతవా



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లె..రామన్నపేట గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. రహదారి మరమ్మత్తులకు నిధులు మంజూరు కావడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి గ్రావెల్ పనులను వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా బొజ్జ మల్లేశం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆశిరెడ్డిపల్లి రామన్నపేట గ్రామాల మధ్య రహదారి అధ్వానంగా ఉందని,భారీ వర్షాల కారణంగా పూర్తిగా అధ్వానంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా రహదారి నిర్మాణం కోసం గ్రావెల్ పోయడానికి 9 లక్షల 54 వేల పైచిలుకు నిధులను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరు చేయించడం జరిగిందన్నారు.

## భీమన్న క్షేత్రం... భక్తజన సంద్రం

**- స్వామివారిని దర్శించుకున్న 40వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయం భీమన్న క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. దాదాపు 40వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మూల వాగుపై కాజ్వేల నిర్మాణం చేపట్టాలి

కొనరావుపేట ప్రభాతవార్త



మూల వాగు పై కాజ్వేల నిర్మాణం చేపట్టాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూల వాగులో నిజామాబాద్ మామిడిపల్లి, బావు సాయిపేట, వట్టిమల్ల నిమ్మ పెల్లి కాజ్వేలు కొట్టుకుపోవడంతో ప్రజలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని . ప్రస్తుతం ఈ గ్రామాలకు వెళ్లే మూల వాగులో తాత్కాలికమరమ్మత్తులు చేపట్టాలని కోరారు. అలాగే ఇందిరా శక్తి చీరల పంపిణీ చేయడం బాగానే ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో మహిళలకు ఇవ్వడం లేదని ఆరోపించారు. అందరికీ ఇవ్వాలని రైతులకు సన్నపు వడ్ల బోనస్ వెంటనే అందజేయాలని సమస్యలు పరిష్కరించకపోతే టిఆర్ఎస్ తరపున మండలంలో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, చంద్రయ్య గౌడ్, యూత్ నాయకులు శివతేజ రావు అరే మహేందర్, జీవన్ గౌడ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన పెన్షనర్స్ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
నూతనంగా ఎన్నికైన పెన్షనర్స్ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్‌ని జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు

## పెద్దపల్లి మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా

పెద్దపల్లి, ప్రభాతవార్త:
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. పెద్దపల్లి మండలంలో మొత్తం 30 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో అందుగులపల్లి ఎస్సీ, అప్పన్నపేట జనరల్, భోజన్నపేట ఎస్సీ మహిళ, భోజన్నపల్లి జనరల్ మహిళ, బ్రాహ్మణపల్లి జనరల్ మహిళ, చీకురాయి జనరల్, దేవునిపల్లి బిసి మహిళ, గోపయ్యపల్లి జనరల్, గౌరెడ్డిపేట్ బిసి మహిళ, గుర్రంపల్లి బిసి, హనుమంతునిపేట బిసి, కనగర్తి జనరల్ మహిళ, కాపులపల్లి జనరల్, కాసులపల్లి ఎస్సీ, కొత్తపల్లి ఎస్సీ మహిళ, కుర్మపల్లి బిసి మహిళ, మారేడుగొండ జనరల్ మహిళ, మూలసాల ఎస్సీ మహిళ, ముత్తారం బిసి, నిమ్మనపల్లి జనరల్, నిట్టూరు జనరల్ మహిళ, పాలితం జనరల్, పెద్దబొంకూర్ ఎస్సీ, పెద్దకల్వల బిసి మహిళ, రాఘవాపూర్ జనరల్ మహిళ, రాగినేడు బిసి, రాంపల్లి జనరల్, రంగాపూర్ జనరల్, సబితం జనరల్ మహిళ, టిఎంకుంట బిసి రిజర్వేషన్ కల్పించారు. దీంతో ఆయా గ్రామాల్లో రిజర్వేషన్ల ప్రకారం పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు.

## గోదావరిఖని ఏసిపి కార్యాలయాన్ని సందర్శించిన డిసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని ఏసిపి కార్యాలయాన్ని పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి సోమవారం సందర్శించారు. డిసిపిగా బాధ్యతలు స్వీక రించిన మొదటి సారి ఏసిపి కార్యాలయానికి వచ్చిన డిసిపికి ఈ సందర్భంగా ఏసిపి పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిపి సబ్ డివిజన్ పరిధి స్టేషన్ ల వారీగా నేర గణాంకాలు, భద్రత చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.

# హిడ్మా ఎన్కౌంటర్ బూటకం

**కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి**

**మావో పార్టీతో శాంతి చర్చలు జరపాలి**

గోదావరి ఖని , ప్రభాత వార్త:
స్థానిక సిరి ఫంక్షన్ హాల్‌లో అన్ని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రధానంగా పేర్కొన్నారు, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ, మావోయిస్ట్ ప్రజలను బూటకపు ఎన్కౌంటర్ చేస్తూ న్యాయ విరుద్ధ చర్యలు చేపడుతున్నదన్నారు. వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా అన్ని ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.వామపక్ష పార్టీలు నవంబర్ 29 న గోదావరి ఖనిలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. మావోయిస్టులను నిర్మూలించడమే కాకుండా ఆదివాసీ ప్రాణాలను కూడా తగ్గిస్తున్న కేంద్రం చర్యలకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. మావోయిస్టులు స్థానిక ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వం మారణహోమం సృష్టిస్తున్నట్టు విమర్శించారు.

## ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..సోమవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో సగ్గు లావణ్య శ్రీనివాస్ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహ ప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ సంస్థల సందర్శన

కొనరావుపేట ప్రభాతవార్త:
విద్యార్థుల మేధాశక్తి పెంపొందించడానికి ప్రభుత్వ సంస్థల పని తీరుపై వారికి అవగాహన కల్పించడానికి సందర్శించామని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్‌లాల్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయాన్ని విద్యార్థులు సందర్శించారు తమ విధులపై ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఎంపీడీవో స్వర్ణ రెడ్డి లు విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై ప్రభుత్వ నిధులపై తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలుసుకోవడం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అజ్మీరా మదన్ లాల్. ఉపాధ్యాయులు విజయ్ కుమార్. రాము. వెంకటేష్. సంజీవ్. ఉపాధ్యాయిని శృతి విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్ని హంగులతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం

## కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో చికిత్స

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలో నూతనంగా నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో హంగులతో ఏర్పాటు చేయనున్నామని కార్పొరేట్ ఆసుపత్రిలో అందించే విధంగా ఇక్కడ ప్రజలకు చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆసుపత్రిలో రూ .12 లక్షలతో స్కానింగ్ మిషన్, ఒక లక్షల 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, లక్ష రూపాయలతో ఏర్పాటుచేసిన ఔట్ పేషెంట్ రూమ్, రూ.5 లక్షల రూపాయలతో నిర్మించిన పేషెంట్ వెయిటింగ్ హాల్, లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన పిల్లల వార్మర్స్, 12 లక్షల రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇక్కడికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా ఆసుపత్రి సిబ్బంది చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని



ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, శశి భూషణ్ కాచే, ఒడ్నల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి,ఉప్పట్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, బండారి ప్రసాద్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్దె డబ్బులు చెల్లించలేదని గిరిజన కళాశాల భవనానికి తాళం వేసిన యజమాని

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల భవనానికి 8 మాసాలుగా అద్దె డబ్బులు ఇవ్వటం లేదని యజమాని కళాశాల కార్యాలయానికి సోమవారం తాళం వేశాడు.కాగా సమాచారం అందుకున్న సిపిఎం పార్టీ నాయకులు కళాశాలను సందర్శించి రెవెన్యూ సిబ్బందితో కళాశాల సిబ్బంది యజమానితో చర్చలు జరిపారు .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథనిలో విద్యావ్యవస్థ రాను రాను నిర్వీర్యం అవుతుందని అన్నారు దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుందని అన్నారు. ఏడు సంవత్సరాలుగా గిరిజన కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుందని ఇంకా ఎన్ని సంవత్సరాలు గిరిజన విద్యార్థులు అద్దె భవనాలలో ఉండాలని ప్రశ్నించారు ఎనిమిది మాసాలుగా అద్దె డబ్బులు యజమానికి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు విద్యార్థులు సంవత్సర పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో కళాశాల భవనానికి తాళాలు వేసి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు విద్యార్థినులు రోడ్డుమీదికి వస్తే ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు అద్దె డబ్బులు చెల్లింపు విషయంలో ఆర్ సి ఓ చేతివాటం ప్రదర్శిస్తున్నాడని అనుకున్న పర్సంటేజ్ ప్రకారం మామూలు ఇవ్వకుంటే అద్దె డబ్బులు చెల్లించడం లేదని ఆర్ సి ఓ పనితీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు మంత్రి శ్రీధర్ బాబు స్పందించి ప్రభుత్వం నుండి రావలసిన అద్దె డబ్బులు విడుదల చేయాలని గిరిజన బాలికల కళాశాల భవనంతో పాటు ఇతర హాస్టళ్లకు పక్క భవనాలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సిపిఎం నాయకులు మంథని లింగయ్య, బాబు రవి, ఉన్నారు

## వార్త డిజిటల్ ఛానల్ లోగోను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



జాతీయ తెలుగు దినపత్రిక వార్త పత్రిక ఆధ్వర్యంలో డిజిటల్ ఛానల్ ఏర్పాటు చేయగా సోమవారం మంత్రి శ్రీధర్ బాబు డిజిటల్ ఛానల్ లోగో ను ఆవిష్కరించారు. మంథని పట్టణం లోని మంత్రి నివాసంలో ఆయన వార్త లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరీష్ సంఘీ, గౌరవ సంఘీ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి పత్రిక రంగంలో ఉంటూ అనేక సంచలనాత్మక కథనాలను ప్రచురించడంతో పాటు పలు సందర్భాల్లో ప్రభుత్వ ఏర్పాట్లు సైతం కీలక పాత్ర పోషించిన పత్రిక "వార్త"పత్రిక అని ఆయన కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టిన పత్రిక అని ఆయన అన్నారు. డిజిటల్ రంగంలో సైతం "వార్త" మరింత ఎత్తుకు వెళ్లి ప్రజలకు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్సీ ఇంచార్జ్ కొమురోజు చంద్రమోహన్, రూరల్ రిపోర్టర్ గువ్వల రమేష్, ముత్తారం రిపోర్టర్ నారాయణ, రామగిరి రిపోర్టర్ ప్రదీప్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చేసింది ఏమీ లేదు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయం లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం ఎన్నికల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్...స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ వారు దోచుకుంటే... స్వాతంత్రం తరువాత కాంగ్రెస్ దోచుకుంది..ఇప్పుడు రెండేళ్లు కాంగ్రెస్ ఏమి చేసింది.. కేసీఆర్ ని తిట్టాలి.. ఫోన్ టాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి అని ప్రజలను మభ్యపెట్టడం... రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భూములను అమ్మడానికి పెట్టాడు..

## ఎమ్మెల్యే తీరుపై అడ్వకేట్ల ఆగ్రహం

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎలా విస్మరిస్తారు**

**కోర్టు భవనాన్ని పెద్దపల్లి పట్టణంలో నిర్మించాలి**

**న్యాయవాదులు విధుల బహిష్కరణ**

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**పెద్దపల్లి పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. పెద్దపల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ను కలిసి, పెద్దపెల్లి జిల్లా కోర్టు సముదాయాన్ని పెద్దపల్లి లోనే ఏర్పాటు చేయాలని శనివారం రోజున విన్నవించగా, ఆ విజ్ఞప్తిని ఎమ్మెల్యే సమ్మతించకపోగా, న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ బయటకు వెళ్లాలని అవమానించిన సంఘటన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చోటుచేసుకుందని పెద్దపల్లి బార్ అసోసియేషన్ కార్యదర్శి వాసు, శంకర్ తెలిపారు.ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ పిలుపుమేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పెద్దపల్లి, ధర్మారం, సుల్తానాబాద్, గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపామన్నారు. ఈ విషయంపై సోమవారం బంధం పల్లిలో మంత్రి శ్రీధర్ బాబు కలిసి పెద్దపల్లి టౌన్ లో జిల్లా కోర్టును నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయవాదులు వాసు. శంకర్,నర్సింగ్ మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్యే జిల్లా కోర్టు భవనాన్ని కట్టిస్తానని ఎలక్షన్ ముందు మాకు రాసి ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు గెలిచిన తర్వాత వస్తే మమ్మల్ని హేళనగా మాట్లాడడం కరెక్టు కాదని వాపోయారు.. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మెంబర్స్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం

మంథని రూరల్ ప్రభాతవార్త:



దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం అని దానికోసం పది లక్షల గొంతులు ఏకమవ్వాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయరాజు కోరారు. సోమవారం మంథని పట్టణంలోని శ్రీపాదకాలని సీయోను చర్చిలో నిర్వాహకులు అంకరి కుమార్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం క్రైస్తవ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు మాట్లాడుతూ రాజు మాట్లాడుతూ 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హోదాను బేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా రాజకీయాలలో దళిత క్రైస్తవ యువకులు చురుకుగా పాల్గొనాలని కోరారు. దళిత క్రైస్తవులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా దళిత క్రైస్తవులకు యస్.సి. హోదా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం, జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ కమిటీ వేసి కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం క్రైస్తవుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని. దళిత క్రైస్తవులపై దాడులను కూడా నివారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సబ్ కా సాథ్ , సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే ప్రధాని నినాదం కేవలం మాటలకే పరిమితమయ్యిందన్నారు, దళిత క్రైస్తవులకు న్యాయం జరిగించుట ద్వారా మాత్రమే సమసమాజ వికాసం జరుగుతుందని కేంద్రం గుర్తించాలన్నారు. రాష్ట్రంలో పది లక్షల మంది దళిత క్రైఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్, మిల్లర్ మూన్, అహరోన్, డేవిడ్ మార్క్, మేకల మల్లేశం, ఎలీషా, జాన్ పాల్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని నుండి శబరిమలకు ప్రత్యేక ఆర్టీసీ బస్ సర్వీస్

మంథని రూరల్ ప్రభాతవార్త:



టీజిఎస్ఆర్టీసీ టూర్ ప్యాకేజీ లో భాగంగా మంథని డిపో నుండి శబరీమల కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడుప నున్నట్లు మంథని డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్ తెలిపారు.మంథని నుండి బయ లుదేరి హైదరాబాద్ ,శ్రీశైలం, మహానంది, కాణిపాకం ,పంబ చేరుకుని తిరుగు ప్రయా ణంలో మదురై, రామేశ్వరం , తిరుపతి, విజయవాడ,వరంగల్, ద్వారా మంథని కి చేరుకోనును. ఇట్టి ప్రయాణానికి గాను చార్జి రూ.6900 రూపాయలుగా నిర్ణయించడమైనది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో బార్డర్ టాక్స్ మరియు పార్కింగ్ చార్జీలను బస్సు బుక్ చేసుకున్న వారే చెల్లించవలసి ఉంటుందని తెలిపినారు. ఒకే బృందంగా వచ్చి 35 సీట్లు బుకింగ్ చేసుకున్న ప్రయాణికులకు ఇద్దరు వంట మనుషులు, ఇద్దరు మణికంఠ స్వాములు (10 సంవత్సరాల లోపు వారు) ఒక అటెండర్ కు సీటు లేకుండా ఉచిత ప్రయాణానికి అనుమతించబడునని తెలిపారు. కావున అయ్యప్ప స్వామి భక్తులు ఇట్టి సదా వకాశం ఉపయోగించుకొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరినారు. బస్సు బుకింగ్ కొరకు 9959225923, 9948671514 లేదా మంథని డిపో లో సంప్రదించగలరని ఆయన తెలిపారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఆవుల సాయవ్వ సోమవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో కలిసి హాజరయ్యారు. సాయవ్వ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సాయవ్వ తొందరగా ఇంటి నిర్మాణం చేసుకొని గృహప్రవేశం చేసుకోవడం ఆనందదాయకమని వారిని ఆదర్శంగా తీసుకొని మిగతా లబ్ధిదారులు కూడా తమ ఇల్లు నిర్మాణాన్ని తొందరగా నిర్మాణం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం వేగంగా అమలవుతుందని అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లను మంజూరు చేయడంలో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసి బిల్లులను పొందాలని ప్రొసీడింగ్స్ పొంది ఇంటి నిర్మాణం చేయని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన ఇతరులను ఎంపిక చేసే అవకాశం ఉంటుందని ఇంటి నిర్మాణం ప్రారంభించని వారు తొందరగా ప్రారంభించి పనులు పూర్తి చేసుకొని బిల్లులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి మజీద్, ఎంపీడీవో నీలగిరి రవీందర్రావు, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, నాయకులు రాపల్లి గంగన్న, తాడూరి సత్యనారాయణ, ఇబ్రాజపల్లి మాజి సర్పంచ్ చిర్ర గంగాధర్, మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, ఓర్సు విజయ్ తదితరులు పాల్గొన్నారు

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

నేటి నుండి ప్రారంభమయ్యే మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు, ఆలయ సిబ్బందికి సూచించారు. మండలంలోని మల్లన్న పేట లో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమై డిసెంబర్ 18వ తేదీ వరకు జరగనున్న జాతర ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం ఎస్పీ పరిశీలించారు. స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్వామివారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ సౌకర్యం ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లో వాహన రాకపోకల ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు



చేయాలని ఆలయ కమిటీ, సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్, సిఐ రవి, ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, ఈవో ముద్దం విక్రమ్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, మాజీ ఎంపిటిసి భీమ సత్యం, ఉత్సవ కమిటీ సభ్యులు లంబ లస్మయ్య, ఆవారి లచ్చయ్య, ముత్యాల గంగన్న, మద్దెల జగన్మోహన్, నాయకులు స్నిద్దకి మల్లారెడ్డి, బండారి మల్లారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి సాయం

ధర్మపురి, ప్రభాతవార్త




ధర్మపురి పట్టణానికి చెందిన ఎడమలపెల్లి శంకర్ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించగా మృతుడి కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రాం సుధాకర్ రావు రూ.10 వేలు విరాళంగా అందించారు. ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. దాంతో రాం సుధాకర్ రావు తనవంతు కొంత సహాయాన్ని అందించాలని భావించి స్థానిక బిజెపి నాయకులకు అట్టి విరాళాన్ని పంపించగా, వారు మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, బెజ్జారపు లవన్, తిరుమందాస్ సత్యనారాయణ, సూరజ్, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం ధర్మన్నపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మైదం గంగారం తల్లి మైదం బాలవ్వ కొద్ది రోజుల క్రితం మరణించగా, ధర్మపురి పట్టణానికి చెందిన మున్సిపల్ కార్మికురాలు బడుగు భూలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో మృతుల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సర్వీస్ లో ఉన్న టీచర్ల రక్షణ కోసం పార్లమెంటులో చట్టం తేవాలి

### టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ అన్ని మండలాల కమిటీలు నవంబర్ 25న ప్రధాన మంత్రికి ఇ మెయిల్, పోస్ట్ ద్వారా వినతి పత్రాలు పంపనున్నామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామన్నరు సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్షకోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు టెట్ వ్రాయాలనే ఆలోచన చెయ్యలేదని డిఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమని టిఎస్ యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, అందుకు పార్లమెంటు సభ్యులు అందరూ తమ వంతు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# ధర్మపురి వార్త

## అర్హులైన మహిళలందరికీ చీరలు

### ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ ప్రారంభించిన చైర్మన్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పెగడపల్లి మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పెగడపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చైర్మన్ ప్రారంభించారు. అర్హులైన మహిళలందరికీ చీరలు అందజేస్తామని తెలిపారు. మహిళలను మహారాణులను చేయాలని లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్ , ఐకెపి ఎపిఎం రవి వర్మ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఐకెపి సీసీలు, వీఎవోలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వోరగల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చాట్ల విజయభాస్కర్, బండారి శ్రీనివాస్ , కడారి తిరుపతి ఐలేని వంశీధర్ రావు, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, ముదిగంటి పవన్ రెడ్డి , బాలసాని శ్రీనివాస్ ,ముంజ మహిపాల్ గౌడ్, మల్యాల ఎల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి పర్యటన

ప్రభాతవార్త, పెగడపల్లి:

నేడు మండలంల్లోరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నాయకులు, లబ్ధిదారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రం తోపాటు, మల్లన్నపేటలో మహిళలకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ లు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా స్వయం సహాయక సంఘాల లోని ఆడబిడ్డలకు రేవంతన్న కానుకగా ఇందిరమ్మ చీరలను అందించి మహిళలను గౌరవిస్తున్నామని ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గృహలక్ష్మి, మహాలక్ష్మి , ఇందిరమ్మ క్యాంటీన్ లు, మహిళ ల కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ లు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

⦿ఆడబిడ్డలకు సారె ప్రభుత్వ పక్షాన ఇస్తున్న చీర

⦿రాష్ట్రఐటి మంత్రి డి.శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:





మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూవయాట్రిస్ సౌజన్యంతో 850 కుట్టు మిషన్లతో మంథని ప్రాంతంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 21 ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. కుట్టు మిషన్ కేంద్రం ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథనిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, తహసీల్దార్ కుమార స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, ఒడ్నల శ్రీనివాస్, కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, నాయకులు సెగ్గెం రాజేష్ , బండారి ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సంక్షేమం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

◗కోనాపూర్‌లో 2 కోట్ల 18 లక్షలతో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

◗చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో సోమవారం రోజున చొప్పదండి శాసనసభ్యుల మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే ముందుగా మండలంలోని కోనాపూర్ గ్రామంలో రెండు కోట్ల 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ నిర్వహించారు. ప్రాంతీయ విద్యుత్ సమస్యలను తగ్గించే ఈ ప్రాజెక్టు స్థానికులకు కీలకంగా మారనుందని ఆయన అన్నారు. అనంతరం కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారతను లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళ స్వయం సహాయక సంఘాల అక్కాచెల్లెళ్లకు చీరలను పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్రం మహిళల అభ్యున్నతే తెలంగాణ ప్రగతి అని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలను కొనసాగించడం తోపాటు, ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటోందని అన్నారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి కోసం చీరల పంపిణీ, గృహలక్ష్మి ్మ పథకం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఉచిత కరెంట్, రైతు భరోసా వంటి నిర్ణయాలు గ్రామీణ స్థాయిలో ప్రభావవంతంగా మారుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న కృషిని ప్రశంసించిన ఎమ్మెల్యే ఆయన ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజల సమస్యలను నేరుగా ఎదుర్కొని పరిష్కార మార్గాలను సూచిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువత ఉపాధి అవకాశాల పెంపు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో ఇందిర మహిళా శక్తి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ విద్యుత్ శాఖ ఎస్ సి సుదర్శన్, డిఇ గంగారాం, ఏడిఇ మహేందర్, ఏఈ రఘునాథ్, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో స్వరూప, సిఐ నీలం రవి, ఎపియం మల్లేశం, ఆర్ ఐ కరుణాకర్, సెర్ప్ సిసి లు వీరకుమార్, శ్రీనివాస్, స్వరూప, కమల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, టి పి సి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగారావు, కేడిసిసిబి మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, కొడిమ్యాల మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, చంద్రమోహన్ రెడ్డి, మల్లేశం, అంజయ్య, రాజమల్లు, నరసయ్య, గంగయ్య, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.


## 25న మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

⬟డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

⬟ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలపై వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 25న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ చేయాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పై సీఎస్ కే.రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేరే విధంగా సమన్వయంతో పనిచేసిన కలెక్టర్లు, ఇతర సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త



మరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చూడాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందించడం జరుగుతుందని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, సహకార సంఘం అధ్యక్షుడు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, జాజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
## గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్కరు గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారుబీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ధర్మపురి నియోజకవర్గ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి, అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన చర్యలు చర్చించారు. ముఖ్యమైన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలంటే నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారుపార్టీలోని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడిపైనా ఉందని, ప్రతి గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారుగ్రామపంచాయతీల ఓటర్ల తుది జాబితా విడుదల సమయంలో పొరపాటుగా తొలగించిన ఓట్లను గుర్తించి అధికారులకు తెలిపేలా పార్టీ నాయకులు పనిచేయాలని సూచించారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై నమ్మకం ప్రజల్లో ఇంకా బీఆర్ఎస్‌పై ప్రగాఢమైన నమ్మకం ఉందని, నాయకులు ఇప్పుడు నుండే ప్రజల్లోకి వెళ్ళి మమేకత పెంచుకోవాలని తెలిపారు. అందుకు పార్టీ నాయకులంతా ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా కలిసికట్టుగా నడవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు గడపగడపకు వివరించాలని ఆయన సూచించారు. విభిన్న అంశాలపై దృష్టి కేంద్రం అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచనలిచ్చారుబీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పథకాలు వంటి అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరలు మహిళా గ్రూప్ సభ్యులకేనా?

### మిగతా వృద్ధ మహిళల సంగతి ఏమిటి ?

### ఉల్లంపల్లి రోడ్డు మరిచినట్టేనా మంత్రి గారు ?

చిగురుమామిడి, ప్రభాత వార్త:

మాటలు కాదు చేతుల్లో పనితనాన్ని చూపించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, మండలంలో పెండింగ్లో ఉన్న వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేయడంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ సోమవారం చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, అనంతరం ఎంపీఓ కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మండలంలోని రేకొండ ఎగ్లాస్పూర్ రోడ్డుకు



2. కోట్ల 10 లక్షలు, ఉల్లంపల్లి సుందరగిరి రోడ్డు 2. కోట్ల 20 లక్షలు, రామంచ ముదిమాణిక్యం రోడ్ల నిర్మాణానికి విధులు మంజూరు చేసి శిలాఫలకాలు వేసి టెండర్ ప్రక్రియ చేశామన్నారు, ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయని అన్నారు. టెండర్లు వేరే వారికి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 2 రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ పనులు ఎందుకు పూర్తి చేయలేదని



ప్రశ్నించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 2. కోట్ల 50 లక్షలు మంజూరు అయిన మౌలిక సదుపాయాలు, కుల సంఘాల భవనాలు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. ఇందుర్తి కోహెడ కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భారీ అవినీతి జరిగింది అని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీలో మహిళా గ్రూపులో ఉండే వారికి మాత్రమే చీరల పంపిణీ చేస్తే ఎలా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేశామన్నారు. ఇందిరమ్మ చీరల ప్రతి మహిళకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి ఇచ్చిన హామీలు, పెండింగ్లో ఉన్న అన్ని పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ రేకొండ గ్రామాల్లో రోకొండ ఎగ్లాస్పూర్ రోడ్డు నిర్మించక గ్రామస్తు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మంత్రి పొన్నం చోద్యం చేస్తున్నారని మండిపడ్డారు. రేకొండ గ్రామస్తులతో మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి , మాజీ రైతు సమన్వయ సమితి పెనుకుల తిరుపతి, జక్కుల రవి , సన్నీల వెంకటేశం, మిట్టపల్లి మల్లేశం, కృష్ణమాచారి, సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు, అనుమాండ్ల సత్యనారాయణ, శివ ప్రసాద్, సిరాజ్, పిల్లి వేణు, కొమ్ము కొమురయ్య, మక్బూల్ పాషా, సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మండల విద్యాధికారి పై ప్రజావాణిలో ఫిర్యాదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండల విద్యాధికారి పై, డిప్యూటేషన్ పేరిట ఎంఈఓ కార్యాలయంలో బోధనేతర పనులు చేస్తున్న గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు పై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత విలువలతో విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల విద్యాధికారి తో కుమ్మక్కై ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట పాఠశాలకు వెళ్లకపోవడం తీవ్ర అధికార దుర్వినియోగమని, ముఖ్యంగా గణితం బోధించవలసిన ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడానికి ప్రోత్సహించవలసిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మండల విద్యాధికారి తన స్వార్థం కొరకు నిరుపేద విద్యార్థులకు విద్యను అందకుండా ఒక రకంగా విద్యా దోపిడిని చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ విషయమై ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు చేసి హుజురాబాద్ లో విద్యార్థులకు చేస్తున్న ద్రోహాన్ని వివరించడం జరిగింది అని తెలిపారు. తక్షణమే బేషరతుగా మండల విద్యాధికారిని, డిప్యూటేషన్ పేరిట మండల విద్యాధికారి కార్యాలయంలో టైంపాస్ చేస్తున్న గోపాల్ రెడ్డి ని సస్పెండ్ చేయవలసిందిగా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. స్పందించిన అదనపు కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.



## 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బైక్ ర్యాలీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సోమవారం హుజురాబాద్ పట్టణంలో బిసి జేఏసి ఆధ్వర్యంలో నాయకులు 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వారు మాట్లాడుతూ బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లును తాము ఆమోదించినప్పటికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించనందున తాము పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామనడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాము కామారెడ్డిలో డిక్లేర్ చేసిన విధంగానే బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్ట ప్రకారము సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్స్ చట్ట ప్రకారం అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే తమ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నాయకులు చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, చిలకమారి శ్రీనివాస్, ఒడ్నాల ప్రభాకర్, ఎర్రబొజ్జ నారాయణ, చల్లూరి రఘుచారి, రావుల సురేందర్, రమేష్, శివాజీ, సాగర్, మధుకర్, ప్రవీణ్, సమ్మయ్య, రజనీకాంత్, శ్రీకాంత్, ఒదెలు, మాదుగుల ఒదెలు, ఎర్ర శ్రీధర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## కళాకారుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 28న కళాభారతిలో జరిగే తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సు పోస్టర్ ను సోమవారం




హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ ప్రాంత కళాకారులు అధిక సంఖ్యలో ఈ సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్, తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాట్ల నిర్మల, జిల్లా ఇంచార్జి బైరి చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రుద్రారపు రామచంద్రం, అందేసి నారాయణ, దాట్ల మోహన్, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలం రంగాపూర్ కల్వరి టెంపుల్ లో సోమవారం ముందస్తు కోతకాల పండుగ, క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యేసుక్రీస్తు ప్రవచనాలను వివరించారు. క్రీస్తు గీతాలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ నెల్సన్, రెవరెండ్ కె. సీమోను బాబు, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిపాటి జయపాల్ రెడ్డి, డాక్టర్ జైదా ప్రకాష్, పుష్పలత, రవి కుమార్, తూముల రాజేశ్వరి, వినయ్, రక్షిత, స్వామి దాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లలితాదేవి, సిసి మౌనిక, వివోఏ కుమ్మరి సుజాత, వివో అధ్యక్షురాలు చిలుముల రేణుక, కార్యదర్శి కుమ్మరి సుమలత, కోశాధికారి నరికే జ్యోతి, సహాయ కార్యదర్శి చిలుమల శిరీష, అన్ని సంఘాల లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.



## విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత

### -- వి. ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ పరిధిలోని కేసీ క్యాంపులో గల మహాత్మా జ్యోతి భాపూలే పాఠశాలలో 35 లక్షలతో రూపాయలతో రెండు అదనపు తరగతుల నిర్మాణానికి ఆయన కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ విషయంలో సమస్యలు తన దృష్టికి రాగానే ఎస్డిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలు విడుదల చేశామని, విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలు పెంచమని, ప్రజా పాలనలో ఒక్కొక్కటిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. స్కిల్ నైపుణ్యం కోసం ఐటిఐ(ఏటిసి) మంజూరు చేపించామని, వైద్య పరంగా హుజురాబాద్, జమ్మికుంట హాస్పిటల్స్ కు చెరో 15 లక్షల చొప్పున 30 లక్షల నిధులు మంజూరు చేపించామని అన్నారు. ఇంకా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

